




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 332, పేజీలు - 08

శుక్రవారం, ఏప్రిల్ 25, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







### ఉగ్రవాదులను మట్టిలో కలిపే

## సమయం ఆసన్నమైంది

**- ప్రధాని మోదీ హెచ్చరిక**



**పాట్నా (ప్రశ్న న్యూస్)** పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీహార్‌లోని మధుబనిలో గురువారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఉగ్రవాదులను, వారికి అండగా నిలిచేవారిని ఏమాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని కఠిన స్వరంతో హెచ్చరించారు. అయితే, ఈ హెచ్చరికను జారీ చేసే క్రమంలో ప్రధాని మోదీ అనుసరించిన వైఖరి ఇప్పుడు చర్చనీయాంశమైంది.
ఉద్వేగంగా హిందీలో ప్రసంగిస్తున్న ఆయన, కీలకమైన హెచ్చరిక సమయంలో ఒక్కసారిగా ఇంగ్లీషులో మాట్లాడారు. హిందీలో ప్రసంగాన్ని కొనసాగిస్తూ, పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని, బాధ్యులైన వారిని శిక్షిస్తామని చెబుతున్న ప్రధాని మోదీ, అకస్మాత్తుగా తన ప్రసంగ భాషను మార్చారు. "ఈ రోజు, బీహార్ గడ్డ పైనుంచి యావత్ ప్రపంచానికి నేను చెబుతున్నాను" అంటూ ఆయన ఇంగ్లీషులో మాట్లాడటం ప్రారంభించారు. (ప్రతి ఉగ్రవాదిని, వారికి అండగా నిలిచే వారిని భారత్ గుర్తిస్తుంది, వారి జాడ కనిపెడుతుంది మరియు శిక్షిస్తుంది. వారిని భూమి చివర వరకైనా వెంటాడుతాం) అని

2లో..

# "కీ" రామారావుడే

**- కేటీఆర్ చేతుల్లోకి కారు స్టీరింగ్.? - ఇక అంతా ఆయనేనా.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం వచ్చే ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. ఎన్నికల్లో ఆయనే అంతా డిసైడ్ చేసేటట్లున్నారు. కేసీఆర్ పార్టీ అధినేతగా ఉన్నప్పటికీ ఆయన గౌరవం ఆయనకు ఉంటుంది.

ఆయన సలహాలు, సూచనలు మాత్రమే తీసుకుంటారు. కేసీఆర్ చెప్పే వ్యూహాలను రాజకీయంగా అమలు చేయనున్నారు. అంతే తప్ప నియోజకవర్గాల్లో కేసీఆర్ జోక్యం మాత్రం ఇక ఉండకపోవచ్చని అంటున్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారు. కేసీఆర్ రాజకీయంగా యాక్టివ్ గా ఉండకపోవచ్చన్న ఊహాగానాలు గులాబీపార్టీలో జోరుగా ఊపందుకుంటున్నాయి. అదే సమయంలో కేటీఆర్ ను ప్రసన్నం చేసుకోవడానికి నేతలు కూడా క్యూ కడుతున్నారు.

**పాదయాత్ర చేస్తానని ఇప్పటికే..**

వచ్చే ఎన్నికలకు ముందు అంటే రానున్న ఏడాది తాను తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ వచ్చే ఏడాది పాదయాత్ర చేసిన తర్వాత కీలకమైన నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. ఇప్పటికే అక్టోబరు నెలలో బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందని కూడా కేటీఆర్ ప్రకటించారు.
ఇక తాజాగా కేటీఆర్ రాజేంద్ర నగర్ ఉప ఎన్నికల్లో పటోళ్ల కార్తీక్ రెడ్డి పేరును ప్రకటించడం కూడా ఈ చర్చకు కారణమయింది. ఏ మాత్రం కేసీఆర్ తో సంబంధం లేకుండా ముందుగానే, ఉప ఎన్నికల ఊసే లేకముందే అభ్యర్థిని ప్రకటించడంతో ఇంకా కారు స్టీరింగ్ కేటీఆర్ చేతుల్లోనే ఉన్నట్లు స్పష్టమయింది.

**అన్నీ అనుభవించి..**

కేసీఆర్ కూడా తొలి పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇక పెద్దగా ఆయన రాష్ట్రం కోసం పనిచేయాలన్న ఆకాంక్ష కూడా లేదు. దీంతో పాటు ఎక్కువ కాలం ఫామ్ హౌస్ లోనే పరిమితమవుతున్నారు. వ్యవసాయంలోనే ఆయన ఎక్కువ గడుపుతూ చాలా

2లో..

### ఏఐ వినియోగించిన

## మానవీయ కోణం ముఖ్యం

**- వర్క్‌షాప్‌కు హాజరై ప్రారంభోపన్యాసం చేసిన సీఎం చంద్రబాబు**

**- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్‌పై వర్క్‌షాప్**

**- పౌర సేవల్లో టెక్నాలజీ వాడకంపై చర్చ**

**- రెండు రోజుల పాటు కొనసాగనున్న వర్క్‌షాప్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్సఫర్మేషన్' అంశంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరై, ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ హాజరయ్యారు. అలాగే వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాశ్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్‌తో సహా పలువురు నిపుణులు కూడా వచ్చారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరిగింది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలన జరిగింది. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికతను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం

2లో..

## ఢీ అంటే ఢీ

**- భారత్‌కు పాక్ కౌంటర్ చర్యలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ తీసుకున్న కఠిన దౌత్యపరమైన చర్యలకు ప్రతిగా పాకిస్తాన్ కూడా తీవ్రంగా స్పందించింది. సిమ్లా ఒప్పందంతో సహా భారత్‌తో ఉన్న అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు గురువారం ప్రకటించింది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన జాతీయ భద్రతా కమిటీ సమావేశం అనంతరం ఈ కీలక నిర్ణయాలు వెలువడ్డాయి. సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడాన్ని పాకిస్తాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఒప్పందం ప్రకారం తమకు రావాల్సిన నీటి ప్రవాహాన్ని ఆపడానికి లేదా దారి మళ్లించడానికి ప్రయత్నిస్తే,

2లో..

## ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

**- భూదాన్ భూముల్లో అక్రమాలు జరిగాయంటూ హైకోర్టులో పిటిషన్**

**- ఐఏఎస్, ఐపీఎస్‌ల బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్లు అంటూ ఆరోపణలు**

**- వివాదాస్పద భూమిపై లావాదేవీలు నిలిపివేయాలని కోర్టు ఆదేశం**

**- ప్రభుత్వం, సీబీఐ, ఈడీ, ప్రతివాదులకు నోటీసులు జారీ**

**- తదుపరి విచారణ జూన్ 26కు వాయిదా**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం పరిధిలోని భూదాన్ భూములకు సంబంధించిన వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ భూముల్లో అక్రమాలు జరిగాయని, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్ పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ భూములపై ఎలాంటి లావాదేవీలు జరపవద్దని స్పష్టం చేసింది.
ప్రతివాదులుగా ఉన్న ప్రభుత్వంతో పాటు ఈడీ, సీబీఐ, పిటిషన్‌లో పేర్కొన్న అధికారులు, వారి కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసింది. మహేశ్ అనే వ్యక్తి ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. నాగారం గ్రామంలోని భూదాన్ భూములను కొందరు ఉన్నతాధికారులు తమ పలుకుబడిని ఉపయోగించి, చట్టవిరుద్ధంగా బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, వారి కుటుంబసభ్యులను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, భూదాన్ భూముల అక్రమాలపై ప్రభుత్వానికి, భూదాన్ బోర్డుకు గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కోర్టు దృష్టికి

2లో..

### దేశవ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు.?

**- కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో అప్రమత్తమైన పోలీసు శాఖ**

**- హైదరాబాద్‌లో కట్టుదిట్టమైన భద్రత**

**- ముంబై, మహారాష్ట్ర తీర ప్రాంతంలోను భద్రత పెంపు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రెండ్రోజుల క్రితం కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది

2లో..

## పైరవీలు చేస్తే సీరియస్ యాక్షన్

**- పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పవన్ వార్నింగ్**



అమరావతి (ప్రశ్న న్యూస్) డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అధికారులకు స్పష్టత ఇచ్చారు. ఉగ్రదాడి మృతులకు పవన్ కల్యాణ్, అధికారులు సంతాపం తెలిపారు. అధికారులు, ఉద్యోగుల సహకారంతో అనతికాలంలోనే వేల కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించినట్లు వివరించారు. అదే సమయంలో తన శాఖ అధికారులకు మార్గనిర్దేశం చేసారు. ఇప్పుడు పవన్ తీసుకున్న నిర్ణయం ప్రభుత్వ వర్గాల్లో ఆసక్తి కరంగా మారుతోంది.పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ కీలక నిర్ణయాలు వెల్లడించారు. గ్రామాలు స్వయంప్రతిపత్తి వ్యవస్థలుగా ఎదగాలని డిప్యూటీ సీఎం పవన్

2లో..

## ఉడికిపోతున్న జనం

**- రెడ్ అలెర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత ఎక్కువయింది. ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. నాలుగు రోజుల నుంచి వర్షాలు పడటంతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏప్రిల్ నెలలోనే 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటం ఆందోళన కలిగిస్తుంది. ఏప్రిల్ లోనే ఇలా ఉంటే మే నెలలో ఇక ఎండలు ఇంకెంత దంచి కొడతాయోనన్న భయం అందరిలోనూ నెలకొంది. ఈ నెల చివరి వారంలో మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని వాతావరణ శాఖ అలెర్ట్ జారీ చేసింది. ఇప్పటికే కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసి ప్రజలను అప్రమత్తం చనేసింది. వీలయినంత వరకూ బయటకు

2లో..

### కేసీఆర్ కోసం జనం ఎదురు చూస్తున్నారు

**- దానం సంచనల వ్యాఖ్యలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత రాష్ట్ర సమితి ఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ కు దాదాపుగా హ్యాండిచ్చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ కు అనుకూలంగా ఆయన మాట్లాడుతున్నారు. భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభ సక్సెస్ అవుతుందని ప్రకటించారు. కేసీఆర్ రాక కోసం జనం ఎదురు చూస్తున్నారని ఆయన అంటున్నారు.

2లో..

## నిఘా వ్యవస్థ బీజేపీ కోసమే

**- పహల్గామ్ దాడి కేంద్రం వైఫల్యమేనన్న షర్మిల**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో యాత్రికులపై జరిగిన ఉగ్రదాడి ఘటనపై వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ భద్రతా వైఫల్యమేనని ఆమె ఆరోపించారు. ఈ దాడికి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ పదవులకు రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. దేశ భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దేశంలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని ప్రధాని మోదీ విస్తృతంగా ప్రచారం చేసుకున్నారని, పెద్ద పెద్ద హోర్డింగులు ఏర్పాటు చేశారని షర్మిల గుర్తుచేశారు. ఏటా కోట్లాది మంది పర్యాటకులు సందర్శించే కశ్మీర్ వంటి సున్నితమైన ప్రాంతంలో భద్రతా లోపం ఎందుకు తలెత్తిందని ఆమె ప్రశ్నించారు. "పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరుపుతుంటే అక్కడ కనీస భద్రతా సిబ్బంది లేకపోవడం దారుణం. ఇది కచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమే. ఇంతమంది ప్రాణాలు కోల్పోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం" అని షర్మిల పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని నియంత్రించాల్సిన బాధ్యత బీజేపీ ప్రభుత్వంపై ఉందని, 'చౌకీదార్' అని చెప్పుకునే మోదీ పాలనలో ఇదేనా భద్రత కల్పించే తీరు అని ఆమె నిలదీశారు. ఈ ఘటన స్పష్టంగా నిఘా వైఫల్యమని, దేశ నిఘా వ్యవస్థలు దేశం కోసం

2లో..

### ప్రపంచానికి దారిచూపేలా

## భారత్ సమ్మిట్ 2025



2లో..

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో అమిత్ షా, జైశంకర్ కీలక భేటీ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కేంద్ర మంత్రులు అమిత్ షా, జైశంకర్ కలిశారు. పహల్గాం ఉగ్రదాడి, భారత్ చర్యల నేపథ్యంలో రాష్ట్రపతితో భేటీ అయిన కేంద్ర మంత్రులు దేశభద్రత, పాక్ దౌత్యపరమైన చర్యలపై కీలక చర్చలు జరిపారు. జమ్మకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దారుణ ఉగ్రదాడి ఘటన భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య సంబంధాలను తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లోకి నెట్టింది. ఈ దాడిలో 26 మంది అమాయక భారతీయులను ఉగ్రవాదులు బలిగొన్న ఘటనపై భారత ప్రభుత్వం అత్యంత తీవ్రంగా

2లో..

## కాలేషాను పరామర్శించిన సీపీఐ నాయకులు



గూడూరు (ప్రశ్న న్యూస్) గూడూరు రెండవ పట్టణంలోని సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ కాలేషాను ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ పరామర్శించారు. ఇటీవల ఆరోగ్యం సరిలేక చెన్నైలో కాలేషా చికిత్స పొందారు. కొన్నిరోజులుగా స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. కాలేషా భాయ్ ను పరామర్శించిన వారిలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, చిల్లకూరు కార్యదర్శి జీ. రమేష్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా ఉన్నారు.

## చంద్రబాబుతో మాట్లాడి బెస్తలకు రాజకీయ అవకాశాలు కల్పిస్తాం : మంత్రి సవిత



వెలగపూడి ( ప్రశ్న న్యూస్ ) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తరతరాలుగా సంప్రదాయ మత్స్యకారులుగా గుర్తింపు పొందిన బెస్త కులస్థులు రాజకీయంగా అట్టడుగున ఉన్నారని అఖిల భారత బెస్త మహాసభ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యాలయంలో మంత్రి సవితను కలిసిన బెస్త మహాసభ నేతలు, బెస్తలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి సవిత , సీఎం చంద్రబాబు, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులతో మాట్లాడి బెస్తలకు ఎంఎల్ఏ, ఎంపీ సహా ఇతర రాజకీయ ప్రాతినిధ్యం, పార్టీ నామినేటెడ్ పోస్టులు ఇచ్చేందుకు అవకాశాలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారని అఖిల భారత బెస్త మహాసభ ఏపీ కన్వీనర్ పీజీ వెంకటేష్ బెస్త అన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బెస్త కులస్తులకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ అందిస్తుందన్న ఆశాభావం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్త మహాసభ నేతలు పాల్గొన్నారు.

# బీజేపీ కొవ్వొత్తి ర్యాలీ

**- అనుచిత వ్యాఖ్యాలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు**

**వరంగల్** పహాల్గం ఘటనకు నిరసన చేసిన బీజేపీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై కేసు నమోదు అయింది. జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం టెర్రరిస్ట్ మరణకాండపై వరంగల్ బిజెపి నేతలు కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు. కొవ్వత్తుల ర్యాలీ బీజేపీ నేత సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు. పోస్ట్ లో మహమ్మద్ ఇమ్రాన్ అనే వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు పోస్ట్ చేసాడు. దాంతో మహమ్మద్ ఇమ్రాన్ పై స్థానిక మాట్టేవాడ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు అయింది. ..

# నెల్లూరులో పోలీసుల హై అలర్ట్

**నెల్లూరు** నెల్లూరు జిల్లాలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. నెల్లూరు జిల్లాలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేసారు. అనుమానితులను విచారిస్తున్నారు. మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ బుచ్చికి చెందిన అహ్మద్ ఇటీవల నాంపల్లి కోర్టులో లొంగిపోయాడు. ఈ నేపద్యంలో పోలీసులు జిల్లాలో స్లీపర్ సెల్స్ పై ఆరా తీస్తున్నారు..

# పహాల్గాం ఘటనపై జగన్ సంతాపం

**విజయవాడ** జమ్మూ కశ్మీర్లోని పహాల్గాం వద్ద ఉగ్ర ముష్కరుల ఆటవిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు వైయస్ జగన్ సంతాపం ప్రకటించారు. గురువారం నాడు అయన కడప జిల్లా ప్రొద్దుటూరు, తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలు, అనంతపురం జిల్లా కంబదూరు, తిరుపతి రూరల్ వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశం అయ్యారు. సమావేశం ప్రారంభంలో జమ్మూ కశ్మీర్లోని పహాల్గాం వద్ద ఉగ్ర ముష్కరుల ఆటవిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపంగా మౌనం పాటించి నివాళు లర్పించి సమావేశం ప్రారంభించారు,.

## నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూ భారతిపై రైతు అవగాహన సదస్సు కార్యక్రమం

**- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్** రైతులు భూ భారతి చట్టం పై రైతులకు పలు అంశాల పై అవగాహన కల్పించిన అధికారులు.భూముల సమస్యల పరిష్కారానికి రైతుల సందేహాలు నివృతి చేసిన అధికారులు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మీ భూములకు సంబంధించి ఈ ప్రభుత్వంలో రక్షణగా ఎలాంటి వివాదాలకు లేకుండా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చింది.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో భూ భారతి పై అవగాహన సదస్సు నిర్వహిస్తుందిభూమి అంటే అదొక గౌరవం గతంలో భూముల వివరాలు గ్రామాల వారిగా ఉండేవి హద్దులతో సహా చెప్పే పెద్దనుషులు ఉండేవారు. అప్పట్లో మాటకు అంత విలువ ఉండేది.సాదా కాగితాల మీద రాసుకొని అదే పత్రంగా ఉండేది తరువాత రిజిస్ట్రేషన్ ల ద్వారా జరిగింది.భూముల విలువ పెరిగిన తర్వాత ఒక్కో భూమి ఇద్దరు రిజిస్ట్రేషన్ చేసుకోవడం అన్నదమ్ముల పంచాయితీ భూముల మధ్య వివాదం గా మారింది.ధరణి వచ్చిన తరువాత భూముల పంచాయితీ పెరిగింది.భూ భారతి చట్టం ద్వారా భూమి ఎవరిదో సమగ్ర వివరాలతో భూ భారతి చట్టం తెచ్చాం. భూమి అమ్ముకోవాలన్న కొనాలన్నా పూర్తిగా వివరాలు ఉంటాయి.

వారసత్వ భూముల్లో కూడా పంచాయతి ఉంది న్యాయబద్దంగా విచారణ జరిగిన తర్వాత భూమి సమస్యలు పరిష్కారం అవుతాయి.కోర్టుల వరకు పోవాల్సిన అవసరం లేదు. ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ ల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుంది.ధరణి ద్వారా 30-40 లక్షల సమస్యల పై అప్లికేషన్లు వచ్చాయి. భూ భారతి ద్వారానే ప్రతి భూమికి సమస్య పరిష్కారం అవుతుంది.ప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేసిన కలెక్టర్ దృష్టికి తీసుకురండి. ఎవరు కబ్జా రాజకీయాలకు అతీతంగా వాటిని కాపాడుతాం వాటిని అభివృద్ధి కొరకు వాడతాం.ఎక్కడైనా పేదలకు భూములు దానం చేసి ఉండి. దానం చేసిన వారు మళ్ళీ గుంజుకున్న అన్నిటికీ రికార్డులు ఉంటాయి.భవిష్యత్ లో భూ పంచాయితీ లు ఉండవు.ప్రభుత్వం అనేక రకాలుగా ఆలోచన చేసి భూ భారతి తీసుకొచ్చింది.మీకు ఏ సమస్య ఉన్న అప్లికేషన్ పెట్టుకోండి.

జూన్ 2 నుండి క్షేత్ర స్థాయిలో అమలు అవుతుంది.మీ సమస్య ఏమున్నా అధికారుల దృష్టికి తీసుకురండి. సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకుంటారు.భవిషత్ లో సమస్యలు ఉండవు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, పిఏసీ చైర్మన్ శివయ్య, ఆర్డీవో రామ్మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పైరవీలు చేస్తే సీరియస్ యాక్షన్

కల్యాణ్ ఆకాంక్షించారు. పంచాయ తీల నిధులు వాటికే ఖర్చు చేయాలని అధికారులకు చెప్పినట్లు పవన్ తెలిపారు. అధికారులు, ఉద్యోగుల సహకారంతో అనతికాలంలోనే వేల కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించినట్లు వివరించారు. పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాలనే చిత్తశుద్ధితో పనిచేసినట్లు పవన్ తెలిపారు. డబ్బులు, సిఫార్సులు లేకుండా పంచాయతీరాజ్‌లో బదిలీల ప్రక్రియ చేశామన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలకు నిధులు ఇచ్చినట్లు వెల్లడించారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచి పనులు నిర్వహించిన గుత్తేదార్లకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నుంచి నిధుల విడుదలలో జాప్యం జరిగిన మాట వాస్తవమని అన్నారు. అతి త్వరలోనే నిధులు వస్తాయని తనకు సమాచారం వచ్చిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు గత ప్రభుత్వం పంచాయితీలకు ఇవ్వలేదని, కూటమి రాగానే వెయ్యి కోట్లకు పైగా ఆర్థికసంఘం నిధులు విడు దల చేశామని పవన్ గుర్తు చేశారు. గ్రామాభివృద్ధి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నా మని వివరించారు. రూల్స్ బుక్‌ను ఎప్పటికీ అతిక్రమించి పనిచేయనని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలకు నిధులు ఇచ్చామని, గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం వల్ల గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్న పవన్, కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకంలో 75 లక్షలకు పైగా శ్రామికులకు నిధులు ఇచ్చామని గుర్తు చేశారు. ఉపాధి హామీ కూలీ అనే పదం వాడొద్దని, కూలీకి బదులుగా గ్రామీణ వికాస శ్రామికుడు అనే పదం ఉపయోగించాలని సూచించారు. పవన్ కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన ఏపీ వాసుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# దేశవ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు.?

మరణించిన సంగతి తెలిసిందే. పాకిస్తాన్ ఆధారిత లష్కరే తోయిబా అనుబంధ సంస్థగా భావిస్తున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదులు ఆ దాడి జరిపారు. మినీ స్విట్జర్లాండ్‌గా పిలవబడే పహల్గాం బైసరన్ ప్రాంతంలోకి ఉగ్రవాదులు సైనిక దుస్తుల్లో వచ్చి అక్కడ ఉన్న పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. కాల్పుల అనంతరం ఉగ్రవాదులు అడవిలోకి పారిపోగా ఈ చర్యను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదులను పట్టుకునేందుకు దేశ రక్షణ దళాలు తీవ్రంగా శ్రమిస్తున్నారు.దేశవ్యాప్తంగా ఉగ్రదాడుల ముప్పు నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్‌శాఖ అప్రమత్తమైంది. ఏప్రిల్ 25, 26 తేదీల్లో జరిగే భారత్ సమిట్%-%2025, మే 7 నుంచి ప్రారంభమయ్యే మిస్ వరల్డ్%-%2025 వంటి కీలక కార్యక్రమాల నేపథ్యంలో రాష్ట్రంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి ప్రధాన కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. సీఎస్ శాంతికుమారి ఆదేశాల మేరకు డీజీపీ జితేందర్ రాష్ట్ర పోలీస్ అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. భారత్ సమిట్ సందర్భంగా 100 దేశాల నుంచి ప్రతినిధులు, మిస్ వరల్డ్‌కు 140 దేశాల నుంచి కంటెస్టెంట్స్ రానుండటంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.సైబరాబాద్ పరిధిలోని కార్యక్రమాల ప్రాంతాలు గురువారం రాత్రి నుంచే భద్రతా కవరేజీ కిందకి తీసుకుంటున్నారు. హైటెక్ సిటీ, పర్యాటక ప్రాంతాలు, పాతబస్తీ లాంటి కీలక ప్రాంతాల్లో తనిఖీలు, నిఘా చర్యలు ముమ్మరం చేశారు. కౌంటర్ ఇంటెలిజెన్స్ ఆధ్వర్యంలో అనుమానితులపై నిఘా కొనసాగుతోంది. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే టెర్రరిస్టుల దాడులకు గురైన ప్రాంతాలు సహా అనేక పర్యాటక ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. కౌంటర్ ఇంటెలిజెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తున్నారు. అనుమానితులు, సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా పెట్టినట్లు పోలీసులు తెలిపారు. నగరంలో అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాలు జరుగుతుండటంతో పోలీస్ యంత్రాంగం సవాల్‌గా తీసుకుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నారు.

# ప్రపంచానికి దారిచూపేలా భారత్ సమ్మిట్ 2025

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు భారత్ సమ్మిట్ 2025. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 25,26 తేదీల్లో'భారత్ సదస్సు-2025' నిర్వహించనుంది. ఈ సమ్మిట్ లో ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. అంతేకాక 100కు పైగా ప్రగతిశీల రాజకీయ పార్టీలు, 40 నుంచి 50 మంది వరకు మంత్రులు, మరో 50 మంది వరకు ఎంపీలు, సెనేటర్లు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. అయితే తాజాగా భారత్ సమ్మిట్ 2025 కు తగిన ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించిన వీడియోను తన అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం పోస్ట్ చేసింది. ప్రపంచానికి దారి చూపేలా భారత్ సమ్మిట్ 2025 అని క్యాప్షన్ ఇచ్చింది. ఇక హైదరాబాద్ వేదికగా నిర్వహించబోయే భారత్ సమ్మిట్ 2025 అనేది చరిత్రలో నిలిచిపోతుందని తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని భట్టి అన్నారు. సమ్మిట్ నిర్ణయాలను తెలంగాణలో అమలు చేస్తామని.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ ప్రతినిధులకు పరిచయం చేస్తామని తెలిపారు. దీంతో ఈ సదస్సుపై సర్వాత్రా ఆసక్తి నెలకొంది. 100కు పైగా దేశాల నుంచి 400మందికి పైగా రాజకీయ, ఆర్థిక ,సామాజిక స్థితిగతుల లో నిష్ణాతులైన వారు సమ్మిట్ కు హాజరవుతారని సమాచారం. రాజకీయ పార్టీలకు చెందిన అంతర్జాతీయ ప్రముఖులు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొననున్నట్లు సమాచారం. ఈ సదస్సులో అంతర్జాతీయ న్యాయం, సమానత్వం అంశాలపై ద్వైపాక్షిక, సైద్ధాంతిక చర్చలు జరుగుతాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు ప్యానెల్ చర్చలు ఉంటాయి. ఏప్రిల్ 25 తేదీన హైదరాబాద్ డిక్లరేషన్ ను ఆవిష్కరించనున్నారు.

# కేసీఆర్ కోసం జనం ఎదురు చూస్తున్నారు

బహిరంగసభకు పెద్ద ఎత్తున వస్తారని చెప్పుకొచ్చారు. అదే సమయంలో ఐఏఎస్ స్మితా సభర్వాల్‌కూ ఆయన మద్దతు పలికారు. కంచ గచ్చిబౌలి విషయంలో స్మితా సభర్వాల్ చేసిన పోస్టులో తేడా ఏమీ లేదన్నారు. ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆమె పోస్టు చేయలేదని చెప్పుకొచ్చారు.

### బీఆర్ఎస్ తరపున గెలిచి ఫిరాయించిన దానం నాగేందర్

బీఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్ తర్వాత కాంగ్రెస్ లోకి ఫిరాయించారు. ఆ పార్టీ తరపున సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసిన స్వల్ప తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో రివర్స్ అయ్యారు. అనర్హతా వేటు పడితే ఒక్క చాన్స్ దానంపైనే ఉంది. ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేశారు. ఈ విషయంలో ఆయనపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ పై ఒత్తిడి రావొచ్చన్న అంచనాలు ఉన్నాయి. అయినా ఆయన కాంగ్రెస్ కు దూరంగానే ఉంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. కానీ ఆయన హాజరు కావడంలేదు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లోనూ కనిపించడం లేదు. ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రిని కూడా కలవలేదు.

### పార్టీ వీడేందుకు దానం సిద్ధమయ్యారా.?

పార్టీ వీడేందుకే సిద్దమయ్యే ఇలా మాట్లడుతున్నారంటూ మరో టాక్ వినిపిస్తోంది. అధికారంలో ఉన్న పార్టీ వీడి మరో పార్టీలోకి వెళ్లడం అనేది సాధారణంగా జరగదు. అదీ పార్టీ మరీ పట్టించుకోవడం లేదు, ఉన్నా ఉపయోగం లేదు అన్న సందర్భంలో తప్ప. ఇప్పుడు దానం విషయంలో అదే జరుగుతోందా అనే అనుమానాలు బలపడుతున్నాయి. ఏదో ఆశించి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరితే తీరా, ఇక్కడ కూడా లైట్ తీసుకుంటారా.? అనే అసంతృప్తితోనే దానం ఇలా సహనం కోల్పోతున్నారు అనే వాదనలు ఉన్నాయి.

### మళ్లీ బీఆర్ఎస్‌లో ఆదరణ లభిస్తుందా.?

ఇప్పుడు దానం నాగేందర్ రాజకీయంగా ఏం నిర్ణయం తీసుకుంటారన్నది కీలకంగా మారింది. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్తే రానిస్తారేమో కానీ గతంలోలా ప్రాధాన్యం ఇవ్వరు. గ్రేటర్ ఎన్నికలు దగ్గర పడుతూండటంతో కాంగ్రెస్ పార్టీనే తన డిమాండ్లను నెరవేరుస్తుందని ఆయన నమ్మకంతో బెట్టు చేస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే ఆయన పార్టీ కార్యక్రమాలకు రావడం లేదు అని కాంగ్రెస్ కూడా ఫీలవడం లేదు. రాకపోతే పోయారులే అనుకుని లైట్ తీసుకుంటున్నారు. దానం సిఫారసులను కూడా పట్టించుకోవడం లేదు. అందుకే బీఆర్ఎస్ ను పొగుడుతున్నారని అంటున్నారు.

## పహల్గామ్ దాడులకు వ్యతిరేకంగా 300 మంది విద్యార్థులతో సెయింట్ విద్యా సంస్థల శాంతి ర్యాలీ

**ఇబ్రహీంపట్నం** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సైంట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పహల్గామ్ ఉగ్ర దాడికి నిరసనగా శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైంట్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ కె చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదం దేశాభివృద్ధిని నాశనం చేస్తుందని అన్నారు. గత పదేళ్లుగా రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కాశ్మీర్ ఎంతో పురోగతి సాధిస్తుందని అన్నారు. భారతదేశంలో అన్ని మతాలు సామరస్యంతో, ఐక్యంగా జీవిస్తున్నారని ఈ రకమైన ఉగ్రమూకల దాడి 145 కోట్ల ప్రజల ఐక్యతను మరియు సామరస్యాన్ని దెబ్బతీయ జాలవని,ఈ తరహా ఘటనలతో అలజడి సృష్టించాలని చూడడం వారి అవివేకం అని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ శాంతి ర్యాలీ ఇబ్రహీంపట్నం బస్ డిపో నుండి ప్రారంభమై అంబేద్కర్ కూడలి వరకు నిర్వహించబడింది. ఇందులో డైరెక్టర్ డాక్టర్ పి వేణుగోపాల్ రెడ్డి, ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ జి అనిల్ కుమార్,డాక్టర్ ఈ హరికృష్ణ, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్స్ మరియు 300కు పైగా విద్యార్థులు పాల్గొని మృతుల కుటుంబాలకి సంతాపం తెలియజేస్తూ ముక్తకంఠంతో ఈ దాడిని ఖండించారు..

## ఉగ్రవాదులను మట్టిలో కలిపే సమయం ఆసన్నమైంది

మోదీ స్పష్టమైన ఆంగ్లంలో, తీవ్ర స్వరంతో పేర్కొన్నారు. సాధారణంగా దేశ ప్రజలను ఉద్దేశించి హిందీలో ఎక్కువగా ప్రసంగించే ప్రధాని, అంతర్జాతీయ ఉగ్రవాదంపై హెచ్చరిక చేసే సమయంలో ఇంగ్లీషు భాషను ఎంచుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందేశం కేవలం దేశ ప్రజలకే కాకుండా, యావత్ ప్రపంచానికి, ముఖ్యంగా ఉగ్రవాదానికి మద్దతిస్తున్న శక్తులకు సూటిగా, ఎలాంటి అస్పష్టత లేకుండా చేరాలనే ఉద్దేశ్యంతోనే ప్రధాని భాష మార్చి ఉంటారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది ఉగ్రవాదంపై పోరులో భారతదేశం యొక్క దృఢ సంకల్పాన్ని అంతర్జాతీయ వేదికపై మరోసారి బలంగా వినిపించే ప్రయత్నంగా కనిపిస్తోందని వారు తెలిపారు. ఆ తర్వాత తిరిగి హిందీలోకి మారిన మోదీ, "ఉగ్రవాదం వల్ల భారతదేశ స్ఫూర్తి ఎప్పటికీ దెబ్బతినదు ఉగ్రవాదం శిక్షార్హమైనది. న్యాయం జరిగేలా చూసేందుకు ప్రతి ప్రయత్నం జరుగుతుంది. యావత్ దేశం ఈ సంకల్పంతో దృఢంగా ఉంది" అని ఉద్ఘాటించారు.

# "కీ" రామారావుదే

వరకూ సేద తీరుతున్నారు. వ్యవసాయ క్షేత్రం అంటే ఆయనకు మక్కువ. రాజకీయంలో అంచులన్నీచూశారు. పార్లమెంటు సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ కు మిగిలిన రాజకీయ నేతలకు మాదిరిగా పెద్ద లక్ష్యాలు ఏవీ ఉండవు. కానీ తాను స్థాపించిన పార్టీని మరొకసారి అధికారంలోకి తీసుకు వస్తే చాలునన్న భావనలో ఉన్నారు. అందుకే ఈసారి ఎన్నికలలో కేటీఆర్ క్రియాశీలకంగా మారనున్నారు. టిక్కెట్లను కూడా ఆయనే కేటాయించనున్నారు. ఇది ఫైనల్ అంటూ గులాబీ పార్టీలే అభిప్రాయపడుతున్నాయి.

## ఏఐ వినియోగించిన మానవీయ కోణం ముఖ్యం

ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై నిపుణులు ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పలువురు నిపుణులు వివరించనున్నారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు, రెండోరోజు విభాగాధిపతులు హాజరుకానున్నారు.

# ఢీ అంటే ఢీ

దానిని 'యుద్ధ చర్య'గా పరిగణిస్తామని పాక్ ప్రధాని కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించింది. తమ జాతీయ శక్తి సామర్థ్యాల మేరకు పూర్తిస్థాయిలో ప్రతిస్పందిస్తామని స్పష్టం చేసింది. అంతేకాకుండా, భారత్‌కు చెందిన లేదా భారత్ ద్వారా నడిచే అన్ని విమానాలకు తక్షణమే తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రకటించింది. భారత్‌తో అన్ని రకాల వాణిజ్యాన్ని, పాకిస్తాన్ మీదుగా ఇతర దేశాలకు జరిగే వాణిజ్యాన్ని కూడా తక్షణమే నిలిపివేస్తున్నట్లు తెలిపింది. భారత్ చర్యలకు బదులుగా వాఘా సరిహద్దు పోస్టును మూసివేయడంతో పాటు, ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్‌లోని సిబ్బంది సంఖ్యను 30కి తగ్గించాలని, ఇక్కడి భారత రక్షణ శాఖ అధికారులను బహిష్కరించాలని కూడా పాకిస్తాన్ నిర్ణయించింది. బుధవారం భారత్ తీసుకున్న చర్యలకు ప్రతిగానే పాకిస్తాన్ ఈ నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, దౌత్య సంబంధాలను తగ్గించడం, పాక్ దౌత్యవేత్తలను, రక్షణ శాఖ అధికారులను బహిష్కరించడం, పాక్ పౌరులకు వీసాలు రద్దు చేసి 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని ఆదేశించడం, అటారీ-వాఘా సరిహద్దును మూసివేయడం వంటి చర్యలను భారత్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, పాకిస్తాన్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపించడం, సరిహద్దుల ఆవల హత్యలు, అంతర్జాతీయ చట్టాలను, కాశ్మీర్‌పై ఐక్యరాజ్యసమితి తీర్మానాలను భారత్ పాటించడం లేదని ఆరోపిస్తూ, ఈ పరిస్థితులు చక్కబడే వరకు ఒప్పందాలను నిలిపివేస్తున్నట్లు పాకిస్తాన్ పేర్కొంది.

# ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

తీసుకువచ్చారు. ఈ వ్యవహారంలో నిజానిజాలు తేలాలంటే సీబీఐ లేదా ఈడీ వంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి, ఈ అంశంపై సమగ్ర విచారణ అవసరమని అభిప్రాయపడ్డారు. దర్యాప్తు జరిగితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వ్యాఖ్యానించారు. తక్షణమే వివాదాస్పద భూములపై ఎలాంటి క్రయవిక్రయాలు గానీ, ఇతర లావాదేవీలు గానీ చేపట్టరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను హైకోర్టు జూన్ 26వ తేదీకి వాయిదా వేసింది.

# ఉడికిపోతున్న జనం

రాకుండా ఇంటిపట్టునే గడపాలని సూచిస్తున్నారు. కేవలం ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే బయటకు రావాలని సూచిస్తున్నారు.

**- నలభై నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రతలు..**

రాష్ట్రంలో క్రమంగా ఎండల తీవ్రత పెరుగుతుంది. వర్షాల తర్వాత అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నంద్యాల జిల్లా గోనవరంలో అత్యధికంగా నలభైనాలుగు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వైఎస్సార్ జిల్లాలో 28, నంద్యాల 22, ప్రకాశం17, పల్నాడు 14, కర్నూలు 10 ప్రాంతాల్లో 41 డిగ్రీలకు కు పైగా నమోదు అయినట్లు ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. 135 ప్రాంతాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి. నేడు 30 మండలాల్లో తీవ్రవడగాలులు, 29 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు తప్పని సరిగా జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది.

**తెలంగాణలో..**

తెలంగాణలో కూడా భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. పెద్దపల్లి, సిరిసిల్ల మంచిర్యాల, జగత్యాల, నిజామాబాద్, నిర్మల్, కొమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో నేడు నలభై ఐదు డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తెలంగాణలోని మిగిలిన జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. రాత్రి పూట కూడా వేడిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. వీలయినంత వరకూ బయటకు రాకుండా ఇంటిపట్టునే ఉండాలని కోరింది. వడదెబ్బ తగిలితే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరింది. ఎక్కువగా నీరు తాగుతూ డీహైడ్రేషన్ నుంచి శరీరాన్ని కాపాడుకోవాలని కోరింది.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో అమిత్ షా, జైశంకర్ కీలక భేటీ

స్పందించింది. దీనికి ప్రతిస్పందనగా పాకిస్థాన్‌తో కీలకమైన సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు బుధవారం ప్రకటించిన కేంద్రం, పాకిస్థాన్ జాతీయులకు అన్ని రకాల వీసాలను రద్దు చేస్తున్నట్లు గురువారం వెల్లడించింది.భారత్ తీసుకున్న ఈ కఠిన నిర్ణయాలకు పాకిస్థాన్ కూడా ప్రతిచర్యలకు దిగింది. భారత విమానాలు తమ గగనతలం గుండా ప్రయాణించకుండా నిషేధం విధించింది. ఇరు దేశాలు తీసుకుంటున్న ఈ నిర్ణయాలతో సరిహద్దుల్లోనూ, దౌత్యపరంగానూ ఆందోళనకర వాతావరణం నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన, అనంతర పరిణామాలు, ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి రాష్ట్రపతికి వివరించినట్లు తెలుస్తోంది. ఈ భేటీకి సంబంధించిన చిత్రాన్ని రాష్ట్రపతి భవన్ అధికారిక 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు.

# నిఘా వ్యవస్థ బీజేపీ కోసమే

కాకుండా, బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారిపైనే దృష్టి సారిస్తున్నాయని ఆమె ఆరోపించారు. "దేశ దర్యాప్తు, నిఘా వ్యవస్థలను సొంత రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారు. నిఘా వర్గాల బలం అంతా ప్రధాని మోదీ కోసం పనిచేస్తోంది తప్ప, దేశ భద్రత కోసం కాదు" అని షర్మిల విమర్శించారు. ఇంత ఘోరంగా భద్రతా వ్యవస్థలు విఫలమైన ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే హక్కు లేదని షర్మిల అన్నారు. వీరు దేశానికి కాదు, బీజేపీకి చౌకీదార్లని ఆమె వ్యాఖ్యానించారు. దేశ భద్రతను పూర్తిగా గాలికొదిలేశారని, ఇది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ తప్పిదమేనని ఆమె స్పష్టం చేశారు. ఈ దాడిలో ఒక ముస్లిం వ్యక్తి కూడా మరణించారని గుర్తు చేస్తూ, దేశంలోని ముస్లింలందరినీ చెడ్డవారిగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందని, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆమె ఆరోపించారు. "ఈ దేశంలో మతం పేరుతో యుద్ధ వాతావరణం సృష్టిస్తున్నారు. అంతర్గతంగా భద్రత కరువైంది. అన్ని మతాలు సమానం అనే భావన లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితులు తీవ్రవాదులకు అవకాశమిచ్చినట్లు అవుతుంది. మోదీ తన సమయాన్ని, శ్రమను దేశ భద్రతపై కేంద్రీకరించి ఉంటే బయటి శక్తులు ఇలా చొరబడే పరిస్థితి ఉండేది కాదు" అని షర్మిల అభిప్రాయపడ్డారు.

# ఆర్ట్స్ కాలేజీకు గుర్తింపు

**హైదరాబాద్ :** ఉస్మానియా విశ్వవిద్యాలయంకు సంబంధించి విశిష్టమైన చిహ్నంగా నిలిచిన ఆర్ట్స్ కళాశాల భవనం మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. దేశంలోని అత్యంత ప్రసిద్ధమైన ట్రేడ్‌మార్క్ భవనాల జాబితాలో ఈ చారిత్రాత్మక నిర్మాణం తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ముంబైలోని తాజ్ హోటల్ , స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనాల తర్వాత.. ఈ ఘనత సాధించిన మూడవ కట్టడంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల నిలవడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం.మేరకు ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాన్ని ఓయూ పూర్వ విద్యార్థి , ప్రముఖ ట్రేడ్‌మార్క్ న్యాయవాది సుభజిత్ సాహా.. ఓయూ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ గారికి అందజేశారు. సుభజిత్ సాహా ఈ ప్రతిష్ఠాత్మక ట్రేడ్‌మార్క్ కోసం గత సంవత్సరం దరఖాస్తు చేశారు. ఈ ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ ద్వారా ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రత్యేక అనుమతి లేకుండా ఆర్ట్స్ కళాశాల భవనం యొక్క చిత్రాన్ని ఎలాంటి వాణిజ్య ప్రకటనలలో గానీ, ఇతర వ్యాపార అవసరాలలో గానీ ఉపయోగించడానికి వీలు లేదు.ఆర్ట్స్ కళాశాల భవనం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిందని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ అన్నారు. ఇప్పటికే ఎంతో గుర్తింపు , ప్రాధాన్యం కలిగిన ఈ భవనానికి ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ లభించడం మరింత గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. ఇది ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులందరికీ గర్వకారణమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ భవనం కేవలం ఒక నిర్మాణం కాదని, తరతరాల విద్యార్థుల జ్ఞాపకాలతో ముడిపడిన ఒక చారిత్రక సంపద అని ఆయన అభివర్ణించారు. భవిష్యత్తులో ఈ భవనం ప్రత్యేకతను కాపాడుకోవడానికి ఈ ట్రేడ్‌మార్క్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మరోవైపు.. తెలంగాణ స్టార్టప్ వ్యవస్థకు ఊతమిచ్చే ౹-హబ్‌కు ప్రతిష్ఠాత్మకమైన 'బెస్ట్ కాన్సీవ్డ్ కోహోర్ట్ 2025' అవార్డు లభించింది. ఢిల్లీలో జరిగిన స్టార్టప్ మహాకుంభ్ 2025లో సెమీకండక్టర్ ప్రోగ్రామ్‌కు ౹-హబ్ ఈ అవార్డును గెలుచుకుంది. ఈ అవార్డు ౹-హబ్ విజన్ , స్టార్టప్‌లను ప్రోత్సహించడంలో దానికున్న నిబద్ధతకు నిదర్శనం.

# భారీగా తగ్గిన ఉల్లిపాయల ధరలు



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని మధ్య తరగతి ప్రజలకు శుభవార్త. ప్రతిఒక్కరి ఇంట్లో నిత్యావసరాల వస్తువుల జాబితాలో ఉల్లిపాయలు కూడా ఉంటాయి. అయితే, ఇటీవల కాలంలో ఉల్లిపాయ ధరలు భారీగా పెరిగాయి. గత నెలలో హోల్ సేల్ మార్కెట్లో కిలో ఉల్లిగడ్డలు రూ. 40 నుంచి రూ.50 వరకు విక్రయాలు చేశారు. దీంతో పేద వర్గాల ప్రజలు తమ వంటల్లో ఉల్లిపాయను దూరం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, ప్రస్తుతం ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టాయి.కొత్త పంట మార్కెట్ కు వస్తుండటంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. ధరలు సగానికి తగ్గిపోయాయి. ప్రస్తుతం కిలో ఉల్లిగడ్డ ధర రూ. 15 నుంచి రూ.20 వరకు విక్రయాలు చేస్తున్నారు. ఈ నెలాఖరుకు ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ లోని మెయిన్ హోల్ సేల్ మార్కెట్లు అయిన ఉస్మాన్ గంజ్, మలక్ పేట, సికింద్రాబాద్ మోండా, బోయిన్ పల్లితోపాటు పలు రైతు బజార్లకు పెద్దెత్తున ఉల్లి వస్తుంది. దీంతో ధరలు పడిపోతున్నాయి.మహారాష్ట్ర, కర్నూల్ నుంచి ఉల్లి ఎక్కువగా దిగుమతి అవుతుంది. తెలంగాణలోని వికారాబాద్ జిల్లా పరిధిలోని తాండూరు, మెదక్ జిల్లాలోని నారాయణఖేడ్, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోని కొల్లాపూర్, అలంపూర్, నల్గొండ తదితర ప్రాంతాల్లో 40వేల ఎకరాల్లో ఉల్లి సాగవుతుంది. ప్రతీయేటా ఏప్రిల్, మే నెలల్లో పంట చేతికి వస్తుంది. దీంతో మార్కెట్లకు ఉల్లిగడ్డలు భారీగా వస్తున్నాయి. హైదరాబాద్ సిటీలోని మార్కెట్లకు రోజుకు 15వేల నుంచి 18వేల క్వింటాళ్లు ఉల్లిగడ్డలు వస్తున్నాయి. మరోవైపు ఉల్లిపై 20శాతం ఎక్స్ పోర్ట్ ట్యాక్స్ ఎత్తివేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కారణంగానూ ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టాయి.

# మహిళల రక్షణకే షీ టీంలు



**కమాన్ పూర్ (పాలకుర్తి )** మహిళల రక్షణకే షీ టీంలు పనిచేస్తున్నాయని ఎస్సై లావణ్య అన్నారు. గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య ఆధ్వర్యంలో పాలకుర్తి లోని వంద రోజుల పని చేసే మహిళలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, మరియు సీనియర్ మెట్ కనుకయ్య మరియు మహిళలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ మౌన దీక్ష



**మంగళగిరి** పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, ఈ దుశ్చర్యలో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా జనసేన పార్టీ మౌన దీక్ష చేపట్టింది. ఇందులో భాగంగా ఈ రోజు ఉదయం నుంచి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మృతులకు నివాళులు అర్పించి మౌన దీక్షకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎం.ఎస్.ఐ.డి.సి. చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ నేతలు కళ్యాణం శివ శ్రీనివాస్, మండలి రాజేష్, బేతపూడి విజయ శేఖర్, గంజి చిరంజీవి, రావి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి విడుదల రజనికి షాక్

**- హైదరాబాద్‌లో మరిది గోపీ అరెస్టు**

**- విశాఖ ఎయిర్ పోర్టులో రజని అడ్డగింత**

మాజీమంత్రి విడదల రజిని మరిది విడదల గోపీని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని విప్రో సర్కిల్ వద్ద గురువారం తెల్లవారుజామున ఏసీబీ అధికారులు గోపిని అరెస్ట్ చేసి గచ్చిబౌలి స్టేషన్‌కు తరలించారు. అక్కడి నుంచి ఆయన్ను విజయవాడ తరలించారు. వైసీపీ పాలన హయాంలో పల్నాడు జిల్లా యడ్లపాడులోని శ్రీ లక్ష్మి స్టోన్ క్రషన్ నిర్వాహకులను బెదిరించి రూ.2. 20 కోట్లు వసూలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో మాజీమంత్రి విడుదల రజనితోపాటు ఆమె మరిది గోపిపైనా కేసు నమోదైంది. వీరికి సహకరించిన ఐపీఎస్ అధికారి జాషూవా సహా మాజీ మంత్రి రజని పీఏ రామకృష్ణపైనా కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం మాజీమంత్రి రజనీతోపాటు ఆమె మరిది గోపి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ హైకోర్టులో విచారణ దశలో ఉండగానే ఏసీబీ అధికారులు గోపిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఈ కేసు కొట్టివేయాలంటూ విజిలెన్స్ అధికారి జాషువా సైతం క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ సైతం విచారణ దశలోనే ఉంది. ఈ కేసులో సహ నిందితురాలిగా ఉన్న విడదల రజనీ విదేశాలకు వెళ్లకుండా రెడ్ అలర్ట్ జారీ చేశారు. ప్రస్తుతం ఆమెను విశాఖపట్నం ఎయిర్ పోర్టులో నిర్బంధించినట్టు సమాచారం.

# పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగం పై వర్క్‌షాప్

**అమరావతి** 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో వర్క్షాప్ నిర్వహించారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు వర్క్షాప్కు హాజరై, ప్రారంభోపన్యాసం చేసారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేసారు. వర్క్షాప్కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు. వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్తో సహా పలువురు నిపుణులు పాల్గొన్నారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరిగింది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుమహిళల రక్షణకే షీ టీంలు.

కమాన్ పూర్ (పాలకుర్తి ) ప్రజా క్రాంతి ఏప్రిల్ 24. మహిళల రక్షణకే షీ టీంలు పనిచేస్తున్నాయని ఎస్సై లావణ్య అన్నారు. గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య ఆధ్వర్యంలో పాలకుర్తి లోని వంద రోజుల పని చేసే మహిళలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, మరియు సీనియర్ మెట్ కనుకయ్య మరియు మహిళలు పాల్గొన్నారు.సరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలన చేసారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పలువురు నిపుణులు వివరించారు.

# మున్సిపల్ ప్రజాధనాన్ని వృధా చేయకండి

**- ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ**

**అమలాపురం** పట్టణంలో మాస్టర్ ప్లాన్ అమలు చేసే ప్రయత్నంలో ఉన్న సందర్భంలో అమలాపురం పురపాలక సంఘ నిధులతో ప్రస్తుత రోడ్డు ప్రక్కన ఉన్న డ్రైనేజీ నిర్మాణ పనులను తక్షణమే ఆపాలని.. ప్రజాధనం వృధా కాకుండా చూడాలనీ.. పట్టణంలో కబ్జాలకు గురైన ఏడు చెరువుల వద్ద నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు కోరారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర.**

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి** రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులకు సూచించారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంతో పాటు రవినగర్(జంగుపల్లి), గొల్లపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అదేవిధంగా, గత ప్రభుత్వంలో దళితులకు మూడెకరాల భూమి, దళితుడిని సీఎం చేస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని.. ఇలాంటి అనేక హామీలను ఇచ్చి పదేళ్ల ప్రజలను మోసం చేసిందని ఎద్దేవా చేశారు. ఇంతకీ ఇరవై ఐదేళ్ల ఉత్సవాలు టీఆర్ఎస్ పార్టీకా? తెలంగాణ పదాన్ని తీసేసిన బీఆర్ఎస్ పార్టీకా? అని ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.బి

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ సంరక్షణ పాదయాత్ర

**మెట్ పల్లి** జగిత్యాల జిల్లా, మెట్ పల్లి మండలంలో బండలింగాపూర్, రాజేశ్వర్రావుపేట, చెర్ల కొండాపూర్ గ్రామం లలో గురువారం జై బాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ లో భాగంగా రాజ్యాంగ సంరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగం ఒక గొప్ప పవిత్ర గ్రంథమని, రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుని యొక్క బాధ్యత అని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరిమహేందర్ రెడ్డి, గండి హనుమాన్ చైర్మన్ ఏనుగు రామానుజన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు జంగ స్వామి, గుడూరు తిరుపతి, ఏ భూమయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు జంగిట్ రాజేందర్ ,యూత్ జిల్లా ఉపాధ్యక్షులు అమ్ముల రాహుల్ , ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి విజయ్ , రాజు , మనోజ్, మల్లయ్య, విశ్వతేజ్ , సత్తయ్య, తుకారం , చిన్నారెడ్డి, మారు ప్రతాప్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేఘ జాబ్ మేళాకు సకల సౌకర్యాలు కల్పించాలి

**- ఎమ్మెల్యే గండ్ర**



**జయశంకర్ భూపాలపల్లి** ఈ నెల 27వ తేదీన జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే యువతకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఏర్పాట్లుపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, పరిశ్రమ లు, వైద్య, విద్య, ఆర్టిఓ, సింగరేణి, జెన్కో అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పదిహేను వేల మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సత్యనారాయణ రావు వివిధ శాఖల జిల్లా అధికారులకు కీలక సూచనలు చేశారు. ఏర్పాట్లుపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇప్పటి వరకు ఆన్లైన్ ద్వారా 7,624 మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం ఏర్పాటు తో పాటు మంచి నీరు, మజ్జిగ, అల్పాహారం తదితర ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్ప గ్రాండ్ లో మంచినీరు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎంకు సూచించారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ సొంత కార్యక్రమంగా భావించి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉపాధి లభించక చదువుకున్న యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని వారిని సన్మార్గంలో నడిపించాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అవుతారని సూచించారు. వేసవి దృష్ట్యా అత్యవసర మందులు,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ ఏర్పాటుతో పాటు ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర బెడ్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకి సూచించారు. కొంతమంది ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం అదే రోజు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. అందుకు కంపెనీల వారీగా ఖాళీలను తెలిపే విధంగా పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. టాస్క్ కంపెనీ ప్రతినిధులు ఒకరోజు ముందుగానే హైదరాబాద్ నుండి భూపాలపల్లికి వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి, జెన్కో అధికారులు వారికి వసతితో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. 87 కంపెనీలు వస్తున్నట్లు సమాచారం ఇచ్చారని, పెరిగే అవకాశముందని తగినట్లు ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జాబ్ మేళా విజయవంతానికి గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయిలో ఎంపీడీవో, ఎమ్మార్వో, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కన్వీనర్ గా ఉంటారన్నారు. మనందరం సమష్టి బాధ్యతగా సమన్వయం చేసుకుంటూ ఇట్టి జాబ్ మేళాను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, జెన్కో సీఈ శ్రీ ప్రకాశ్, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, పరిశ్రమల జిఎం సిద్దార్థ, క్రీడల అధికారి రఘు,ఆర్టిఓ సంధాని, డీఈవో రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాంలో ఉగ్రదాడి ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది

**- మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి**

**- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టుల పై జరిగిన ఉగ్రదాడి ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ప్రాంతంలో ట్రెక్కింగ్‌లో ఉన్న పర్యాటకులపై ఉగ్రమూకలు దాడి చేసిన ఘటన కాశ్మీర్ నే గాక దేశాన్నే కుదిపేయడం పై గురువారం ఓ ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పహల్గాంలో టూరిస్టుల పై జరిగిన ఉగ్రదాడి పిరికిపందల చర్య ఆయన ఖండించారు. ఈ దాడిలో 30 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తనను బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకున్నట్లు తెలియజేశారు.ఈ దాడిలో మరణించిన వాళ్లలో ముగ్గురు తెలుగు వాళ్లు ఉండటం అత్యంత బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలబడం అభినందనీయమన్నారు. అలాగే ఉగ్రవాదం పై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# విజయ మిల్క్ యూనిట్‌లో మానవహారం

**విజయవాడ** పహల్గం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ విజయవాడ లోని కృష్ణ మిల్క్ యూనియన్ (విజయ) మిల్క్ ఫ్యాక్టరీలో మానవహారం ఏర్పాటు చేసారు. ఈ మానవహారంలో పాల్గొని ఉగ్రవాదులు దాడిని ఎంపీ కేశినేని శివనాథ్ ఖండించారు.ఎంపి మాట్‌ఆడుతూ పహల్గం ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ఈ దాడి పాకిస్తాన్ ఆధ్వర్యంలోనే జరిగింది.

ఉగ్రవాదులు దాడుల్లో గాయపడిన వారికి సానుభూతి తెలియజేయడంతోపాటు మృతి చెందిన వారికి సంతాపం ప్రకటించారు. ఇలాంటి అమానుషమైన దాడులకు పాల్పడిన వారిని ప్రేరేపించిన వారిని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుంది. దేశ ప్రజలందరూ ఐక్యమత్యంగా ఒకటై ఉంటున్న సమయంలో విభేదాలు సృష్టించటానికి ఉగ్రవాదమూకలు ఈ దాడికి పాల్పడ్డారు. దేశ ప్రజల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న అరాచక శక్తుల్ని కఠినంగా శిక్షించాలని దేశ ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారని అన్నారు.దేశాభివృద్ధిని చూసి ఓర్వలేక పాకిస్తాన్ ఆధ్వర్యంలో ఉగ్రవాదులు ఈ ఉన్మాద చర్యకు పాల్పడ్డారని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి పతావుల్లా, రాష్ట్ర తెలుగు మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు ఆషా, రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), మేనేజింగ్ డైరెక్టర్ ఈశ్వర్ బాబు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**ములుగు ప్రతినిధి :** ఈ నెల 27న జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో భాగంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు ఏటూరునాగారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట చలో వరంగల్ బి.ఆర్.ఎస్ పార్టీ 25 వ రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ఏటూరునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ ఆవిష్కరించారు.

అనంతరం ఏటూరునాగారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో పాలకులంతా తెలంగాణను అన్ని రంగాల్లో అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరు కోలేక తనకున్న అన్ని పదవులకు రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 27.04.2001 తేదీన ఏర్పాటు చేసిన పార్టీయే బి ఆర్ ఎస్ పార్టీ అన్నారు. 14 సంవత్సరాల పోరాటం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 10 సంవత్సరాల తెలంగాణ సుభిక్ష పాలన చేసిన నాయకుడు, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ఈనెల 27 న ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు వరంగల్ లో జరిగే 25 సంవత్సరాల రజతోత్సవ సభను విజయవంతం చేయుటకు సబండ వర్గాల ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి, ఎండి ఖాజాపాషా,,గండపల్లి నర్సయ్య, మేరుగు వేంకటేష్, దొడ్డ కృష్ణ, తాడూరి రఘు,మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం, నియమ నిబంధనలు పాటించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి**



ములుగు (ప్రశ్న న్యూస్)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి ప్రవేట్ హాస్పిటల్స్ యజమాన్యంతో మీటింగ్ నిర్వహించారు. ప్రవేట్ హాస్పిటల్ యజమాన్యం తో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం, నియమ నిబంధనలు పాటించాలని, హాస్పటల్ యందు ధరల పట్టికలు, సేవలందించే డాక్టర్ల పేర్లను డిస్ప్లే చేయాలని, బయో–మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్, ఫైర్ సర్టిఫికెట్ ఉండాలని ,లేనియెడల , ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్– 2010 ప్రకారం హాస్పిటల్స్ పై చర్య తీసుకోబడుతాయని, నిబంధనలు పాటించని ప్రవేట్ హాస్పిటల్ కు 10.000(పది వేల రూపాయలు)నుండి 5,00,000( ఐదు లక్షల) వరకు జరిమానా విధించబడతాయని తెలిపారు. పి .సి. పి. యన్. డి.(పిసి–పి యన్ డీ టీ) ఆక్ట్ ప్రకారం లింగ నిర్ధారణ చేయకూడదని తెలిపారు. ఏవైతే ప్రైవేట్ హాస్పిటల్స్ లింగ నిర్ధారణ చేసినట్లు నిర్ధారణ అయితే వారిపై ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల ప్రైవేట్ నర్సింగ్ హెూమ్స్ లో చేసిన వైద్య సేవలను , హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో 5వ తారీకు లోపల నమోదు చేయాలని ఎస్. ఓ సరూప రాణి ప్రైవేట్ హాస్పిటల్ యజమాన్యానికి హెచ్. ఎం. ఐ .ఎస్ పోర్టల్ గురించి ట్రైనింగ్ ఇచ్చినారు. రాబోయే వర్షాకాలంలో మలేరియా, డెంగు పరీక్షలు చేసినప్పుడు పాజిటివ్ కేసెస్ నిర్ధారణమైనప్పుడు జిల్లా కార్యాలయానికి సమాచారాన్ని అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ తల్లి ఆరోగ్యం పోషణాధికారి డాక్టర్. శ్రీకాంత్, జిల్లా ప్రోగ్రాం శిశు ఆరోగ్యం మరియు వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్. రణధీర్ ,డెమో. సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. పూర్ణ సంపత్ రావు, ఎస్. ఓ స్వరూప రాణి ,మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, డి ఈ ఓ నిఖిల్ ప్రైవేటు హాస్పిటల్స్ యజమాన్యం పాల్గొన్నారు.

# రైతుల భూములకు రక్షణ కవచంలా భూ భారతి

**- గిడ్డంగుల సంస్థ చైర్మన్**

**భూ భారతి అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగులద సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.**



ఖమ్మం(ప్రశ్న న్యూస్) జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలం కేంద్రంలోని యస్.ఆర్.గార్డెన్ నందు భూ భారతి చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ. గతంలో ఉన్న ధరణి లో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కోత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు ,రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కోత్త చట్టం భూ భారతి తీసుకు వచ్చిందన్నారు రైతుల భూముల హక్కులను పరిరక్షింస్తుందని తెలిపారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే భూమి ఉన్న ప్రతి రైతుకి భూధార్ కార్డును ప్రభుత్వం ఇవ్వనుందని, దీని ద్వారా ఏ సర్వే నెంబర్ ఎంత భూమి ఉందో రైతుకు తెలుస్తోంది అన్నారు. ధరణి రాకముందు భూములన్నింటిని వీఆర్వో వ్యవస్థ నిర్వహించేదని, ధరణి వచ్చిన తరువాత వీఆర్వో వ్యవస్థను ప్రభూత్వం తీసివేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి దానిని పునరుద్ధరించనుందన్నారు. ధరణి లో అప్పీల్ వ్యవస్థ లేదని, భూ భారతి కింది స్థాయిలో ఎమ్మార్వో తప్పు చేస్తే సవరించే అవకాశం ఆర్డివో కు ఉందని తెలిపారు..

# రాష్ట్ర ర్యాంకుల పట్ల ఆది అభినందనలు

**- విద్యార్థుల లక్ష్య సాధనకు పిలుపు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం అభినందించారు. వెములవాడలోని గురుకుల కాలేజీ విద్యార్థి హేమంత్ వొకేషనల్ ఎంఎల్టీలో 496 మార్కులతో రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించగా, ఆదిల్ షరీఫ్ ఎల్ఎండిటీలో 483 మార్కులతో రెండవ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 900కి పైగా మార్కులు పొందిన 16 మంది విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, “విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం గర్వకారణం. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఉన్నత లక్ష్యాల కోసం విద్యను సాధనంగా ఉపయోగించుకోవాలి,” అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఐటీఐలు, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపనతో విద్యార్థుల భవిష్యత్‌కు మార్గం సుగమమవుతోందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గురుకులాల డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచి విద్యార్థుల సౌకర్యాలను మెరుగుపరిచామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, లెక్చరర్లు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

**- హిందువులపై దాడులను ఖండించిన బీజేపీ నేతలు**





వేములవాడ, (ప్రశ్న న్యూస్)జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో హిందువులపై జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ వేములవాడ అర్బన్ మండల బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నంది కమాన్ చౌరస్తాలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ నేతృత్వం వహించగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు లింగపల్లి శంకర్, ఏరెడ్డి రాజిరెడ్డి, గుండెకర్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.అలాగే బీజేవైఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక అనిల్, మండల ఉపాధ్యక్షులు బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జింక శ్రీనివాస్, కార్యదర్శులు కొలనూరి సంజీవ్ రెడ్డి, చొక్కాల మధు, కోశాధికారి సోలంకి అరవింద్, బూత్ అధ్యక్షులు సిల్వెని ప్రశాంత్, గణేష్, కంసాని రాము, చింతకుంట నర్సయ్య తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.పహల్గాంలో హిందువులపై జరిగిన దాడులు బాధాకరమని, దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమిష్టిగా పోరాటం చేయాలని నేతలు పిలుపునిచ్చారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులకు సన్మానం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన గుడిసె జశ్వంత్ కుమార్, గుడిసె రిశాంత్ కుమార్ ఇంటర్మీడియట్ మొదటి,రెండవ సంవత్సరాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో వారిని గురువారం కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి, వేములవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, విద్యలో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నల్ల సతీష్ రెడ్డి, గుడిసె అనిల్ కుమార్, మెట్ట దేవానంద్, వికుర్తి సాయి, వనపర్తి మహేందర్, వనపర్తి జగన్, ఏజెంట్ శంకర్, రెండుమిద్దెల సురేష్, కవ్వంపల్లి దేవయ్య, గుడిసె లక్ష్మిరాజాం, గుడిసె ప్రవీణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి అదానీ బిర్లా తోడ్పాటు

**- రూ.2 లక్షల విలువైన సిమెంట్ బస్తాలు విరాళం**




వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల కోసం బిర్లా–%ూ%1 సిమెంట్ సంస్థ రూ.2 లక్షల విలువైన సిమెంట్ బస్తాలను విరాళంగా అందించింది. ఈ సంస్థ ఇటీవల అదానీ గ్రూప్‌లో భాగమైంది. అదానీ భాగస్వామ్యంతో సంస్థ తరపున ఇది తొలి విరాళం కావడం గమనార్హం.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వినోద్, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు, అలాగే ఆలయ అర్చకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆదానీ సంస్థ ఆలయ అభివృద్ధి పనుల తోడ్పాటును అభినందించారు.

# నియోజకవర్గంలో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తాను : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (ప్రశ్న న్యూస్) పశ్చిమ నియోజకవర్గంలో మహిళా నాయకత్వాన్ని పెంచి, వారిని రాజకీయంగా ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామినిచ్చారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో మహిళా నేతలతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలని అడిగి సమస్యలు తెలుసుకున్నారు. డివిజన్ లో ప్రజలు ఎదురుకొంటున్న సమస్యల్ని, చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ప్రధానంగా సానిటేషన్ సమస్య అధికంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి మహిళలు తీసుకొనివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ మహిళాశక్తికి తిరుగులేదని నిరుపించారని, చంద్రబాబు అరెస్ట్ సమయంలో మహిళలు రోడ్డెక్కి తమ నిరసనని తెలియజేసారని,ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్ధులను భారీ మెజారిటీ తో గెలిపించటం మహిళల పాత్ర కీలకమన్నారు. మహిళలు ఆర్ధికంగా ఎదగటానికి చంద్రబాబు నాయుడు ఎంతో సహకరించారని, మహిళా పక్షపాత ప్రభుత్వం తమదేనన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో మహిళా నాయకత్వం పెరగాలని, మహిళలు కూడా క్రియాశీలక రాజకీయాలలో చురుకయిన పాత్ర పోషించాలని,దీనికి తానూ సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో మానం పద్మ శ్రీ, తేలుకుట్ల హనుమాయమ్మ, అడకా పద్మావతి,శ్రీవల్లి, దాసరి జ్యోతి, చెంబేటి మణికుమారి, లాం నవమి, గంటా మౌళిక,మునగ నూకాలమ్మ,నాగ జయంతి, బత్తుల రమణ, శివ లీల, పంచుమర్తి కల్పన,బెజవాడ రమ్య,బొంతు శివ జ్యోతి,మీనాక్షి,నంది సరస్వతి,నేపాక పద్మ,గుర్రం మల్లేశ్వరి,పానకాల వెంకట మహాలక్ష్మి,ములక సత్యవాణి రెడ్డి, జీవని,కూరాకుల శోభారాణి,రోజా,సుజాతా,సయ్యద్ కరిమున్, జమునా, నాగురా,శంశున్,పగడాల బాల కోటమ్మ, ప్రమీల, వకులా దేవి తదితరులు పాల్గొన్నారు.

**జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రదాడి మృతులకు ఘనంగా నివాళులు అర్పించిన ఉపాధిహామీ కూలీలకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిది గణేష్.**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలం విలోచవరం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాశ్మీరు మృతులకు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కాశ్మీర్లోని హల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మందిని అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్నారని అతి క్రూరమైన ఈ చర్యను వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మృతుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు

# జీడిపిక్కల ఫ్యాక్టరీ ఇంకెప్పుడు

**సీజన్ ఆఖరిలో జీడిపిక్కలు కొనుగోలు చేయటం హాస్యాస్పదం**

**లక్ష్యం ప్రకారం జీడపిక్కలు కొనుగోలు చేయాలి**

**కిలోకు రూ. 200ల గిట్టుబాటు ధర ఇవ్వాలి**

**గ్రేడ్ తో సంబంధం లేకుండా పిక్కలన్నీ కొనుగోలు చేయాలి**

**ఏఎంసీ ప్రాంగణంలో జీడిపిక్కల ఫ్యాక్టరీ ఏర్పాటు పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



పార్వతీపురం (ప్రశ్న న్యూస్) జీడిపిక్కల ఫ్యాక్టరీ ఇంకెప్పుడు స్థాపిస్తారని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, నియోజకవర్గం చైర్మన్ సిరసపల్లి సాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, జిల్లా నాయకులు కోలా కిరణ్ తదితరులు పార్వతీపురంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేయ తలపెట్టిన జీడి పిక్కల ఫ్యాక్టరీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎప్పటికీ ప్రాథమిక పనులు పూర్తికాని పక్షంలో ఏర్పాటు ఇంకెప్పుడు జరుగుతుందన్నారు. సుమారు ఫిబ్రవరి నాటికి జీడిపెక్కడ దిగుబడి ఆరంభమవుతున్నప్పటికీ గత రెండు రోజుల క్రితం నుండి జీడిపిక్కలు కొనుగోలు చేయడం పట్ల అధికారుల అలసత్వం తేటతెల్లమవుతుందన్నారు.

జిల్లాలో సుమారు 65 వేల ఎకరాల జీడి తోటలు సాగుతున్నప్పటికీ వాటి నుండి వచ్చే పిక్కలు దాదాపు దళారులే కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం కనీసం వాటిని కొనుగోలు చేసే ప్రయత్నం చేయకపోవడం బాధాకరమన్నారు. ఇన్నాళ్లుగా గిరిజన రైతులు పండించే జీడి పిక్కలు దళారులకే పంట పండుతోందన్నారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ, ప్రజా సంఘాలు జీడి పరిశ్రమలు జిల్లాలో ఏర్పాటు చేయాలని, గిరిజన రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని పోరు చేయటంతో, అయిష్టంగా రెండు రోజుల క్రితం నుండి జీడిపిక్కలు కొనుగోలు ప్రారంభించారన్నారు. ఈ ఏడాది 1385 క్వింటాళ్లు జీడి పిక్కల కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించడం సంతోషకరమన్నారు. అయితే లక్ష్యం ప్రకారం జీడిపెక్కలు కొనుగోలు చేయాలన్నారు. మొక్కుబడిగా కొనుగోలు చేసి కాగితాలపై అంకెలు చూపించరాదన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో జీడి పిక్కలు, చింతపండు తదితర వాటి కొనుగోలు అంతా మభ్యపెట్టడమే జరుగుతుందని ఆరోపించారు.

సమయపాలన లేకుండా బాధాకరమన్నారు. ఇప్పుడు జీడి పిక్కల సీజన్ దాదాపు ఆఖరు స్టేజ్ కి వచ్చిందన్నారు. ఇప్పటికే దాదాపు 80% పిక్కలు దళారుల వద్దకు చేరాయి అన్నారు. ఇటువంటి తరుణంలో ఇప్పుడు పిక్కలు కొనుగోలు ప్రారంభిస్తే లక్ష్యం ఏ విధంగా చేరుకుంటారో అధికారులకే తెలియాలన్నారు. మొక్కుబడిగా మభ్య పెట్టేందుకే ఈ చర్యలు అన్నారు. అలాగే దళారులు కిలో జీడి పిక్కలు రూ.155 నుండి రూ.160లు వరకు కొనుగోలు చేస్తుంటే, ఐటీడీఏ మాత్రం ఇంకా తక్కువ రేటుకు కొనుగోలు చేస్తామనటం సరికాదన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ నటి



టాలీవుడ్ ప్రముఖ నటి, 'సంక్రాంతికి వస్తున్నాం..' మూవీ ఫేమ్ మీనాక్షి చౌదరి కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. గురువారం ఉదయం సుప్రభాత సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయానికి చేరుకున్న నటికి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించి శేషవస్త్రంతో సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం వెలుపల నటిని చూసిన భక్తులు ఆమెతో ఫొటోలు, సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి చూపారు.

# పాకిస్థానీ అంటూ ఆరోపణలు

### - తీవ్రంగా స్పందించిన ప్రభాస్ హీరోయిన్



తాను పాకిస్థాన్ సంతతి యువతినంటూ వస్తున్న వార్తల్ని ఫౌజీలో రెబల్ స్టార్ ప్రభాస్ సరసన నటిస్తున్న హీరోయిన్ ఇమాన్వీ ఎస్మాయిల్ ఖండించారు. అందులో ఎలాంటి నిజం లేదని అన్నారు. తాను పాకిస్థానీ సైనికాధికారి కూతురు అన్నది పచ్చి అబద్ధమని ఆమె పేర్కొన్నారు. కావాలనే ట్రోలర్లు సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వ్యాప్తి చేసినట్లు ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘ పోస్టు పెట్టారు. "నేను పాకిస్థానీ సైనికాధికారి కూతురినన్నది పచ్చి అబద్ధం. ఆ దేశంతో మా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు. ఆన్‌లైన్‌లో ట్రోలర్లు ఆ విషయాన్ని కావాలనే వ్యాప్తి చేశారు. మా తల్లిదండ్రులు లాస్ ఏంజిలిస్‌కు వలస వెళ్లారు. నేను అక్కడే పుట్టాను.

అక్కడే చదివాను. స్టడీస్ పూర్తయిన తర్వాత నటిగా, డ్యాన్సర్‌గా కెరీర్‌ను ప్రారంభించాను. సినిమా నా జీవితంలో ఎంతో ప్రభావాన్ని చూపింది. భారతీయత, భారత సంస్కృతి నా రక్తంలోనే ఉన్నాయి. నేను భారతీయ అమెరికన్‌ని అని గర్వంగా చెబుతాను. హిందీ, తెలుగు, గుజరాతీ, ఇంగ్లిష్ మాట్లాడే భారత సంతతి అమ్మాయిని నేను. కొన్ని పేరున్న వార్త సంస్థలు కూడా నా విషయంలో కనీస పరిశోధన చేయకుండా తప్పుడు వార్తలు ప్రచారం చేయడం బాధాకరం. సోషల్ మీడియాను మంచి కోసం ఉపయోగించండి. ఈ బాధాకర సమయంలో ద్వేషాన్ని కాకుండా ప్రేమను వ్యాప్తి చేయండి" అని ఇమాన్వీ తన పోస్టులో రాసుకొచ్చారు.

## టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న

# ధనశ్రీ వర్మ



భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ మాజీ భార్య, ప్రముఖ కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ త్వరలో టాలీవుడ్‌లో అడుగుపెట్టబోతుంది. ధనశ్రీ వర్మ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఆకాశం దాటి వస్తావా. ఈ సినిమాకు శశికుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. నిర్మాత శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మిస్తున్నారు. కొరియోగ్రాఫర్ యష్ ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించబోతుండగా.. మలయాళ నటి కార్తీక మురళీధరన్ కీలక పాత్రలో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. ఈ సినిమాతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది ధనశ్రీ వర్మ. యుజ్వేంద్ర చాహల్‌తో విడాకుల అనంతరం కెరీర్‌పై ఫోకస్ పెట్టిన ఈ అమ్మడు ప్రస్తుతం వరుస సినిమాలకు సైన్ చేస్తుంది ఇందులో భాగంగానే ఆకాశం దాటి వస్తావా సినిమాకు ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. ఇందులో ధనశ్రీ డ్యాన్సర్‌గా కనిపించబోతుంది.

## ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయానికి వచ్చిన ఎస్ఎస్ రాజమౌళి



ప్రముఖ సినీ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ప్రాంతీయ రవాణా కార్యాలయాన్ని (ఆర్టీవో) సందర్శించారు. ఆయన తన అంతర్జాతీయ డ్రైవింగ్ లైసెన్స్‌ను పునరుద్ధరించుకునేందుకు (రెన్యూవల్) వచ్చినట్లు హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (జేటీసీ) రమేష్ అధికారికంగా తెలిపారు. లైసెన్స్ రెన్యూవల్ ప్రక్రియలో భాగంగా రాజమౌళి స్వయంగా ఆర్టీవో కార్యాలయానికి విచ్చేశారు. అక్కడ అవసరమైన దరఖాస్తు ఫారమ్‌పై సంతకం చేయడంతో పాటు, డిజిటల్ ఫోటో కూడా దిగారు. అధికార నిబంధనల ప్రకారం ఆయనకు పునరుద్ధరించిన అంతర్జాతీయ డ్రైవింగ్ లైసెన్స్‌ను అందజేశారు. దర్శకధీరుడు రాజమౌళి తన అంతర్జాతీయ డ్రైవింగ్ పర్మిట్ రెన్యూవల్ కోసమే ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయానికి వచ్చారని జేటీసీ రమేష్ స్పష్టం చేశారు. సూపర్ స్టార్ మహేశ్ బాబుతో రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కనున్న తదుపరి భారీ చిత్రానికి సంబంధించి విదేశాల్లో చిత్రీకరణ జరపాల్సి ఉందని, అందుకోసమే ఈ అంతర్జాతీయ లైసెన్స్ అవసరం పడిందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆయన లైసెన్స్ రెన్యూవల్ చేయించుకున్నట్లు సమాచారం.

## భాషలు, సరిహద్దుల పేరిట

## సిగ్గు లేకుండా కొట్టుకుంటున్నాం

### - నటుడు శంతను భాగ్యరాజ్



ప్రముఖ తమిళ దర్శకుడు కె. భాగ్యరాజ్ కుమారుడు, నటుడు శంతను భాగ్యరాజ్ దేశంలో నెలకొన్న భాషా, ప్రాంతీయ విభేదాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ, ఉగ్రవాదులు దాడి చేసేటప్పుడు బాధితులు హిందీ, తెలుగు, కన్నడ లేదా తమిళం మాట్లాడేవారా అని అడగరని ఆయన గుర్తు చేశారు. మనం భారతీయులమనే విషయాన్ని గుర్తించి, ఒకరిపై ఒకరు ద్వేషం పెంచుకోవడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. పహల్గాం ఉగ్రదాడి ఘటనపై శంతను తన ఎక్స్ ఖాతా ద్వారా స్పందించారు. "పహల్గామ్‌లో, మీరు హిందీ, తెలుగు, కన్నడ, తమిళం వారా అని ఉగ్రవాదులు అడగలేదు. ఉత్తర భారతీయులా, దక్షిణ భారతీయులా అని కూడా పట్టించుకోలేదు. ఇక్కడ శత్రువు తన సమయాన్ని వృథా చేయాల్సిన అవసరం లేదు, ఎందుకంటే అతని పనిలో 90 శాతం మనమే చేస్తున్నాం... మనం సిగ్గు లేకుండా భాషలు, సరిహద్దుల గురించి పోట్లాడుకుంటున్నాం (లేదా పోట్లాడేలా చేయబడుతున్నాం)" అని శంతను తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మనమందరం భారతీయులమని గుర్తుంచుకోవాలని, ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. "బుల్లెట్‌కు నీ కులం ఏంటి, నీ మతం ఏంటి అని తెలియదు. ఇది కనువిప్పు కావాలి. ఒకరిపై ఒకరు ఈ అర్థంలేని ద్వేషానికి, ప్రతికూలతకు ఇకనైనా ఫుల్‌స్టాప్ పెడదాం" అని శంతను అన్నారు. పహల్గాం దాడి వార్త వెలువడిన వెంటనే స్పందించిన తొలి సినీ ప్రముఖులలో శంతను ఒకరు. ఈ దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన, బాధితుల కోసం ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉగ్రవాదం ఎప్పటికీ ఆగదని, మనకు మనమే అండగా నిలవాలని, ఐక్యంగా ఉండాలని కోరారు.

## ఓటీటీలోకి వచ్చేసిన

## మోహన్ లాల్ 'ఎల్2 ఎంపురాన్'..

### - స్ట్రీమింగ్ ఎక్కడంటే.!



మలయాళం నుంచి వచ్చి బాక్సాఫీస్ వద్ద రికార్డులు సాధించిన మోహన్ లాల్ 'ఎల్ 2: ఎంపురాన్' తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ఈ సినిమాలో మలయాళీ సూపర్ స్టార్, నటుడు మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించగా.. మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఒకవైపు పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతునే మరోవైపు వివాదాల్లో చిక్కుకుంది. రీసెంట్‌గా ఈ చిత్రం రూ.250 కోట్లకు పైగా వసూళ్లను కూడా రాబట్టింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది.ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో నేటి నుంచి ఈ చిత్రం తెలుగుతో పాటు మలయాళం, కన్నడ, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

# పాకిస్థాన్ నటులపై భారత్‌లో నిషేధం..

### 'అబీర్ గులాల్' సినిమాపై కేంద్రం బ్యాన్



జమ్మూ కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పహల్గాంలో ప్రకృతి అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యటకులపై సోమవారం మధ్యాహ్నం ఉగ్రవాదులు దాడి జరిపిన విషయం తెలిసిందే. ఈ నరమేధంలో 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడితో కశ్మీర్‌లోయతోపాటు దేశంమొత్తం భగ్గుమంది. ఈ ఉగ్రదాడికి ప్రతీకారంగా కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇదిలావుంటే ఈ ఘటన అనంతరం పాకిస్థాన్‌కి చెందిన నటులపై భారత ప్రభుత్వం నిషేధం విధించినట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. పాకిస్తానీ నటుడు ఫవాద్ ఖాన్ 9 ఏండ్ల తర్వాత మళ్లీ బాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటి వాణీకపూర్ , పాకిస్థాన్ నటుడు ఫవాద్ ఖాన్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'అబీర్ గులాల్' ఈ సినిమా మే 09న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ఇందులో పాకిస్థాన్ నటుడు ఫవాద్ ఖాన్ హీరోగా నటిస్తుండడంతో మూవీని కేంద్రప్రభుత్వం బ్యాన్ చేసినట్లు తెలుస్తుంది. అలాగే పాకిస్థాన్‌కి చెందిన నటులపై భారత్‌లో నిషేధం విధించబోతున్నట్లు సమాచారం. ఇటీవలే ఈ మూవీ నుంచి రెండు పాటలను చిత్రయూనిట్ విడుదల చేయగా.. తాజాగా వాటిని యూట్యూబ్‌లో నుంచి మేకర్స్ తొలగించారు.

## ఒక ఫోన్ ను సెక్యూరిటీ సిబ్బందికి ఇచ్చి రెండో ఫోన్‌ను స్పాట్ కు తీసుకెళుతున్నారు: నాని



దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కలయికలో భారీ ఎత్తున తెరకెక్కుతున్న చిత్రం 'ఎస్ఎస్ఎంబీ 29' . ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్న ఈ సినిమా చిత్రీకరణ ఇటీవల ఒడిశాలోని అటవీ ప్రాంతంలో జరిగింది. అయితే, ఈ షెడ్యూల్‌కు సంబంధించిన కొన్ని కీలక విజువల్స్, ముఖ్యంగా మహేశ్ బాబుకు చెందినవి, ఆన్‌లైన్‌లో లీక్ కావడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ లీకులపై తాజాగా నేచురల్ స్టార్ నాని స్పందించారు. ఓ భారీ ప్రాజెక్టు అన్నాక ఇలాంటి ఘటనలు తప్పవని ఆయన అభిప్రాయపడ్డారు.రాజమౌళి వంటి అగ్ర దర్శకుడి సినిమా అంటే నిర్మాణ కార్యక్రమాలు చాలా పెద్ద ఎత్తున జరుగుతాయని నాని గుర్తుచేశారు. "వేల సంఖ్యలో జూనియర్ ఆర్టిస్టులు, వందల మంది సాంకేతిక నిపుణులు ప్రతి విభాగంలోనూ పనిచేస్తుంటారు. సాధారణంగా షూటింగ్ ప్రదేశాలకు సెల్‌ఫోన్లు అనుమతించరు. అయినప్పటికీ, కొందరు వ్యక్తులు నిబంధనలను అతిక్రమిస్తుంటారు. కొందరు చిత్రబృందం కళ్లుగప్పి ఫోన్ లోపలికి తీసుకెళుతుంటారు. ఒక ఫోన్‌ను సెక్యూరిటీ సిబ్బందికి ఇచ్చి, రెండో ఫోన్‌ను ఎవరికీ తెలియకుండా స్పాట్‌కు తీసుకెళుతున్నారు. రహస్యంగా ఫోటోలు, వీడియోలు తీస్తున్నారు" అని నాని వివరించారు. లీక్ చేయాలనే ఉద్దేశం ఉన్నప్పుడు అడ్డదారులు వెతుకుతారని, దీనిని పూర్తిగా నిరోధించడం సవాలుగా మారుతోందని నాని అన్నారు. "లీక్ చేయాలని భావించినప్పుడు ఎన్నో అడ్డదారులు ఉంటాయి. దీని గురించి మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. రాజమౌళి ఎంతో రహస్యంగా సినిమాను చిత్రీకరించాలని ప్రయత్నించినప్పటికీ కొన్ని విజువల్స్ బయటకు వచ్చాయి. మనం కచ్చితంగా వీటికి అడ్డుకట్ట వేయాలి. ఇలాంటివి జరగకుండా ఎదుర్కోవాలి" అని నాని స్పష్టం చేశారు.

## భూ భారతి 2025 రైతు అవగాహన సదస్సు : కలెక్టర్ రాహుల్ రాజ్



వెల్దుర్తి (ప్రశ్న న్యూస్ ) మండల కేంద్రం రైతు వేదికలో కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం భూ భారతి – 2025 పై రైతు అవగాహన సదస్సు కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూభారతి చట్టంపై కళా ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భూ భారతి చట్టంపై సందేశం రైతులకు వినిపించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం మీ అందరికీ అనుకూలంగా ఉండే భూ భారతి తీసుకొచ్చింది ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహిస్తుందిరెవెన్యూ శాఖ పక్షాన గతంలో ఉన్న ధరణి ద్వారా ఎలా నష్టం జరిగిందో ఇప్పుడు కొత్తగా భూ భారతి చట్టాని తీసుకొచ్చింది భూ భారతి చట్టంలో రికార్డుల్లో సవరణ చేయడానికి ఆప్షన్ ఉంది ప్రజా వాణి లో ధరణి లో తప్పు పడిన పేర్లు తొలగించే ప్రయత్నం చేసిన కాలేదు..

ఇప్పుడు తప్పుగా వచ్చిన రికార్డులు ఉన్న పేరు ఇద్దరిని పిలిచి నెల రోజుల్లో సమస్య పరిష్కారం చేయవచ్చుభూమి అంటేనే ఆత్మగౌరవం అలాంటి భూమి వివాదాల్లో ఉండడం తదితర అంశాల పరిష్కారానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. మ్యుటేషన్ ,రిజిస్ట్రేషన్ , ఫోర్జరీ , కబ్జా లాంటివి తహశీల్దార్, ఆర్డీవో,కలెక్టర్ స్థాయిలో అయిపోతుందని తెలిపారు.భూ రికార్డుల్లో ఎవరి పేరు ఉంది.. ప్రభుత్వ భూమి గా ఎలా మారింది,అసైన్డ్ భూమి గా ఎలా మారింది అనే దానిపై ఈ చట్టంలో అన్ని రికార్డులు పహాని తదితర కాపీలు తీసుకోవచ్చు అని సుదీర్ఘంగా వివరించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ కృష్ణ రైతులు పాల్గొన్నారు.

## ముష్కరుల దాడికి నిరసనగా వేములవాడ న్యాయవాదుల మౌన దీక్ష

### - విధులు బహిష్కరణ



వేములవాడ,(ప్రశ్న న్యూస్)జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ముష్కరులు భారత పౌరులపై విచక్షణారహితంగా జరిపిన హత్యాకాండను ఖండిస్తూ, వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సభ్యులు కోర్టు ప్రధాన ద్వారం ఎదుట రెండు నిమిషాల మౌన ప్రదర్శన నిర్వహించి, కోర్టు విధులను బహిష్కరించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కటకం జనార్దన్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... ముష్కరుల దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తూ, అమాయక ప్రజలపై దాడులు నిర్వహించిన దుండగులను తక్షణమే గుర్తించి, వారిపై కఠినమైన శిక్షలు విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు తమ బార్ అసోసియేషన్ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, రేగుల దేవేందర్, కేశన్న గారి గోపికృష్ణ, కిషోర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, పురుషోత్తం, పిట్టల మనోహర్, పెంటరాజు, గోగికారి శ్రీనివాస్, నక్క దివాకర్, నాగుల సంపత్ కుమార్, గొంటి శంకర్, మాదాసు దేవయ్య, పిల్లి మధు, పంపరి శంకరయ్య, రేగుల రాజకుమార్, గుజ్జే మనోహర్, బొజ్జ మహేందర్, కనికరపు శ్రీనివాస్, బీమా మహేష్ బాబు, గుడిపల్లి మహేష్, కనపర్తి రాజశేఖర్, ఉల్లెందుల అశోక్, నాగేంద్రబాబు, హరి,శంకర్, మహిళ న్యాయవాదులు జక్కుల పద్మ,పావని, మమత, నాయిమా నాసారి తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన డాక్టర్ . గొట్టిపాటి లక్ష్మి.



కురిచేడు(ప్రశ్న న్యూస్) లో కస్తూరిబా గాంధీ బాలికల కళాశాల నందు నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన డా. గొట్టిపాటి లక్ష్మి. , కురిచేడు మండల కేంద్రం లోని ఎస్ఎస్సి కాలనీ నందు గల కస్తూరిబా గాంధీ బాలికల కళాశాల కె.జి.బి.వి. టైప్ – 4, కోటి 94 లక్షల రూపాయల అంచనాలతో నిర్మించ తలపెట్టిన బాలికల వసతి గృహము నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి , టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు గల్లీ యువతను టార్గెట్

- కల్లు తాగి గల్లంతైయిన పేద బతుకులు - మచ్చుకైనా కానరాని ఎక్సైజ్ అధికారులు
- కల్తీ కల్లు మత్తులో చిన్నాభిన్నం అవుతున్న నిరుపేదల బతుకులు
- కాలకూట విషాన్ని పేదల శరీరాల్లోకి నింపుతుంది ఎవరు.?
- కల్లు తాగి కళ్ళు బైర్లు కమ్మిన సగటు జీవులు - హైదరాబాద్ మహానగరంలో కల్తీ కల్లు కన్నీళ్లు పెట్టిస్తుంది
- ఆర్టీసీ కాలనీలో కల్లు దుకాణంలో కల్తీ కల్లు తాగి చిందులేస్తున్న వారిని మార్కెట్లో వదిలేస్తున్నారు




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కల్తీ కల్లు పై కన్నేసిన ఎక్సైజ్ అధికారులు.అయిన కూడా కన్నింగ్ గాండ్లు దారే సెపరేట్. ఎవ్వరికి దొరకకుండా హైదరాబాద్ నగరం నడిబొడ్డున కల్తీ కల్లు దందా జోరుగా సాగుతోంది.సికింద్రాబాద్ తిరుమల గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఆర్టీసీ కాలనీలో కల్లు దుకాణంలో కల్తీ కల్లుతో అమాయక నిరుపేదలు బలౌతున్నారు.గత కొంత కాలంగా పేద నిరుపేద కుటుంబాలకు చెందిన చిరు ఉద్యోగులు అలసిపోయిన జీవితానికి ఊరట కోసం సెదతీరడానికి కల్లు దుకాణంలో కల్తీ కల్లు సేవిస్తున్నారు.ఈ క్రమంలో షాపు యజమాని వ్యసనానికి అలవాటు పడిన ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారు.అదిగాక కాలకూట విషాన్ని పేదల శరీరాల్లోకి నింపి ఆర్థికంగా స్థిరపడుతున్నారు.ఈ అమాయక నిరుపేదలు చాలా మంది మత్తు పదార్థాలు కలిపిన కల్లు తాగుతూ అనారోగ్యంతో బాధ పడుతున్నారు.మరి కొంతమంది అయితే మానసిక స్థితి కోల్పోతున్నారు.అలాగే లెక్క లేని అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.మత్తుపై గమ్మత్తైన నిర్ణయాలు తీసుకుంటున్న ఎక్సైజ్ శాఖ అధికారులు.కల్లు మాఫియా రెచ్చిపోతున్న ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నిరెత్తన్నట్లు వ్యవహరించడం, మామూళ్ళ మత్తులో మునిగి తేలుతున్నారు.నిబంధనాల ప్రకారం ఎక్సైజ్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు కల్లు దుకాణాలు తనిఖీ చేయాలి.నమూనాలను ప్రాథమికంగా పరిక్షించడానికి




అధికారుల వద్ద " మినీ కిట్లు" అందుబాటులో ఉన్నాకూడా షాపుల పై చర్యలు శూన్యం.ఎక్కడ నమూనాల ఫలితాలు విడుదల చేసిన దాఖలాలు లేవు.కల్తీ తేలిన దుకాణాలపై కొంత మేరకు జరిమానా విధించి చేతులు దులుపుకుంటున్నారు.అలాగే పేదవాళ్ళ ప్రాణాలు గాల్లో కలిసినప్పుడు మాత్రం హడావిడి చేసే అధికారులు, వాస్తవాలు గ్రహించి దుకాణాలపై నిఘా పెడితే కొంతమందినైనా కాపాడినవారౌతారు కదా!మార్కెట్లో విగత జీవి:గడిచిన ఐదు రోజుల క్రితం బోయిన్ పల్లి మార్కెట్ ప్రధాన ప్రాంగణం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో వచ్చి స్పృహ తప్పిన వ్యక్తిని వదిలేసి వెళ్లిపోయారు.అక్కడే విధి నిర్వహణలో ఉన్న సెక్యూరిటీ సిబ్బంది గమనించాడు.అలాగేస్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు "108"సంఘటన స్థలానికి చేరుకుని విగత జీవిగా పడివున్న వ్యక్తిని పరిక్షించగా స్పృహ తప్పిన వ్యక్తి ఫూల్ గా కల్లు సేవించాడని తిరుమలగిరి పోలీసులతో పేర్కొన్నారు. అసలు విషయం ఆరా తీస్తే దగ్గరలో ఉన్న కల్లు దుకాణంలో కల్తీ కల్లు సేవించడంతో గుర్తు తెలియని వ్యక్తి ప్రాణాలపైకి తెచ్చుకున్నట్లు "108"సిబ్బంది తెలిపారు.గతంలో ఈ కల్లు షాపు యజమాని ఇలాగే కల్లు ఫూల్ గా సేవించిన వారిని గుట్టు చప్పుడు కాకుండా కారా?న,బోయిన్ పల్లి,అల్వాల్ తిరుమల గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్మానుష్య ప్రాంతంలో వదిలి వెళ్ళిపోతారు.అలా వదిలేసిన
గుర్తు తెలియని వ్యక్తి నుంచి శరీరభాగాలు ఉబ్బడం,నోట్లో నుంచి,ముక్కులో నుంచి లాల జలం బయటకు రావడం అందర్నీ ఆశ్చర్య పరుస్తోంది.పరిమితికి మించి డైజోఫాం,క్లోరో హైడ్రేట్ కారణంగా నాడీవ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుంది.ఆలోచనాశక్తి తగ్గి మతిమరుపు వచ్చేస్తోంది.అలాగే కాలేయం పై ప్రభావం చూపుతుంది.విచక్షన కోల్పోతారు.మొన్నీ మధ్య నిజామాబాద్ లో కల్తీ కల్లు ద్వారా పదుల సంఖ్యలో ప్రాణం మీదికి తెచ్చుకున్న విషయం విదితమే! ఈ నేపథ్యంలో ఎక్సైజ్ అధికారులు కల్తీ కల్లును నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ధర్పల్లి మండలంలో పలు అభివృద్ధి పనుల పర్యటన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామబాద్ జిల్లా ధర్పల్లి మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో పాటు అరికేల నర్సారెడ్డి, ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, జెసిబి సీను, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మత్యా నాయక్, లోక్కిడి రాములు, సీతయపేట మాజీ సర్పంచ్ లోక్కిడి విజయ, సితాయి పేట ఆశన్న, హొన్నాజిపెట్ మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, దమ్మన్నపేట మాజీ సర్పంచ్ కొండ శేఖర్,రామడుగు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్, కాంగ్రెస్ కార్యకర్తలు వివిధ గ్రామాల మాజీ సర్పంచులతో కలిసి ఎమ్మెల్యే భూపతి రెడ్డి ధర్పల్లి మండల్ మద్దూల్ ప్రాంతంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ధర్పల్లి మండలంలో సితాయి పేట్ గ్రామాన్ని మోడల్ విలేజ్ గా ఎంచుకొని ఇందిరమ్మ ఇళ్ల కింద సాంక్షన్ అయిన 118 ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ప్రతి స్కీంను మొదటగా ఈ



గ్రామానికి సాంక్షన్ చేసి తర్వాత ప్రతి గ్రామానికి కూడా ప్రభుత్వ ఫలాలు అందించే విధంగా కృషి చేయాలని తలచిన మన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సితాయిపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన సిసి రోడ్ల పనులకు స్కూల్ పనులకు పూజ నిర్వహించారు.మద్దుల్ తాండ గ్రామపంచాయతీ నూతన భవన ప్రారంభోత్సవం చేసి వాడి గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి, హొన్నాజిపేట్ లో సిసి రోడ్, ఇంటర్నల్ సిసి



రోడ్లు, ఎన్ఆర్ఈజిఏస్ పనులకు ప్రారంభోత్సవాలు కొట్టల్ పల్లి లో సిసి రోడ్లు, నడిమితండా లో బీటీ రోడ్ పనులకు శ్రీకారం చుట్టారు, అనంతరం జగదాంబ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ ప్రతి స్కీంను ముందటికి తీసుకెళ్తామని ఐదేళ్ల వరకు ప్రభుత్వం ఉంటుంది అన్ని పనులు చేసి ఇస్తాం అని అన్నారు.

# పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందించిన ఎస్పీ వకుల్ జిందాల్

విజయనగరం (ప్రశ్న న్యూస్) పోలీసుశాఖ ఆధ్వర్యంలో విజయనగరం పట్టణం పోలీసు లైన్స్ లో నడపబడుతున్న పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫైనల్ పరీక్షల్లో 100శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లుగా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించినందుకు వేడుకగా జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి, విద్యార్థులకు తినిపించారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ నామమాత్రపు ఫీజులతో పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో ఇతర కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం పోలీసు స్కూలు నుండి ప్రప్రథమంగా 13మంది విద్యార్థులు 10వ తరగతి తుది పరీక్షలకు హాజరుకాగా, 100శాతం ఉత్తమ ఫలితాలతో 13మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణులయ్యారన్నారు.

ఇదే రకమైన ఫలితాలను పోలీసు స్కూలు విద్యార్థులు భవిష్యత్తులో కూడా సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలు సాధించుటలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల మంచి శ్రద్ధ కనబర్చారని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా స్టడీ అవర్స్ నిర్వహించారన్నారు. విద్యార్థుల విజయం ఇక్కడితో ఆగిపోకూడదని, విజయ పరంపర ఇక్కడ నుండే ప్రారంభం కావాలన్నారు. పోలీసు వెల్ఫేర్ స్కూలును ఇంకా అభివృద్ధి



చేసేందుకు అవసరమైన బిల్డింగ్సు, టీచింగు, మెథడాలజీ, మెటిలియల్ వంటి ప్రణాళికలు, ప్రతిపాదనలను తీసుకొని వస్తే, వాటిని పాఠశాలలో అందుబాటులోకి తీసుకొని వచ్చి, భవిష్యత్తులో జిల్లా లోనే క్రమశిక్షణ, ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న పాఠశాలగా తీర్చిదిద్దుతామని ఎస్పీ అన్నారు.

పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య మాట్లాడుతూ తమ స్కూలు పిల్లలు డైమండ్స్ గా మార్చడంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించారని, వారికి సబ్జెక్ట్స్ పరంగా ఎటువంటి సందేహాలు ఉన్నా, ఎప్పటికప్పుడు వాటిని నివృత్తి చేసామన్నారు. గత కొన్ని మాసాలుగా ఉపాధ్యాయులు పడిన శ్రమ మంచి ఫలితాలు ఇచ్చిందని, తమను ఎంతగానో ప్రోత్సహిస్తున్న జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ పి.సౌమ్యలత, అదనపు ఎస్పీ ఎఆర్ జి.నాగేశ్వరరావు, ఆర్ ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాసరావు, హెచ్.ఎం.సంధ్య, స్కూలు ఇన్చార్జ్ ఆర్ఎస్ఐ వర ప్రసాద్ ఇతర పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో శ్రీగాయత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం



గూడూరు ( ప్రశ్న న్యూస్) 10వ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీగాయత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు విజయదుంధుభి మోగించినట్లు కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భ%శీ%గా విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు.కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ సుహానా 573, పరమేశ్వరి 572, స్పందన 553, సంభ్రాంత్ 532,సాయిపూర్ణ చంద్ర 531, సల్మా 524, కుమార్ 512 మార్కులు మరియు 570 మంది ఆపైనా ఇద్దరు విద్యార్థులు , 500 పైన 7 మంది విద్యార్థులు సాధించి మొదటి బ్యాచ్ లోనే రికార్డు ఫలితాలు సాధించినట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు విజయం సాధిస్తున్నారని పాఠశాల కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఉత్తీర్ణతలైన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో అకడమిక్ డీన్ శ్రీహరి, ఉపాధ్యాయులు మస్తాన్బీ, రఫీ, రజిని, సుప్రజ, రాఘవయ్య, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ లో అవినీతి రాజ్యం

- నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేయని వైనం
- సిబ్బంది ఇష్టారాజ్యం, అక్రమ నిర్మాణాల జోరు
- జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు సిబ్బంది
- విస్టింగ్ అవర్స్ 3 నుండి 5 వరకు అందుబాటులో ఉండని అధికారులు






**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతితో ప్రభుత్వానికి రావల్సిన సొమ్ము సిబ్బంది స్వాహా చేస్తున్నారు.అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తూ అందినకాడికి దండుకుంటున్నారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నారు. గత కొంత కాలంగా టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సీటీప్లానర్ కృష్ణ మోహన్ సెలవుపై వెళ్లాగా , టీపీఎస్ సైట్ల విజిట్ పేరుతో బీజీగా మారడంతో ప్లానింగ్ విభాగంలో అధికారులు అందుబాటులో లేక పలు ఫిర్యాదులపై వచ్చే ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. అధికారులు లేకపోవటంతో సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు జోరుగా సాగుతున్నాయి. కాప్రా, ఎఎస్ రావునగర్, చర్లపల్లి, హెచ్బీకాలనీ, పద్మశాలిటౌన్ షిప్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు వెలుస్తున్నా అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. పద్మశాలి టౌన్ షిప్ లో టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమ నిర్మాణాలంటూ అదనపు అంతస్తుల నిర్మాణాలను గుర్తించి స్లాబ్ నిర్మాణంలోనే సెంట్రింగ్ బాక్సులను తొలగించినా, యథేచ్ఛగా నిర్మాణాలు పూర్తికావస్తున్నాయంటే అధికారుల బాధ్యతారాహిత్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, సిబ్బంది ఇక్కడి కాలనీలో వెలుస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవలంటేనే తీసుకున్న లంచాలు అడ్డు వస్తున్నాయా అంటూ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. సర్కిల్ పరిధిలో మచ్చుకైనా నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు సాగిస్తూ సిబ్బంది అక్రమ నిర్మాణాలను పెంచిపోషిస్తూ అందినకాడికి దోచుకుంటూ ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయాన్ని అధికారులు నీరుగార్చుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెసిడెన్షియల్ అనుమతులతో పక్కగా కమర్షియల్ నిర్మాణాలతో పాటు, షెడ్లు, అదనపు అంతస్తులు, పెంట్ హౌజ్ ల నిర్మాణాలు ఇలా ఎక్కడపడితే అక్కడ విచ్చల విడిగా కొనసాగుతున్నాయి. ఇక్కడి నిర్మాణాలకు సూత్రదారులు ఎవరు.? అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తోన్న సిబ్బంది భవనానికో రేటు వసూలు చేస్తూ అక్రమనిర్మాణదారులకు కొమ్ముకాస్తూ సోమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాగా టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులు ప్రైవేటు వ్యక్తులను పెట్టి పక్కాగా పనిచేయించుకుంటూ , అందిన కాడికి దండుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. దీంతో ఫైల్ కో రేటు చొప్పున వసూళ్లు చేస్తూ దళారులు దర్జాగా రంగప్రవేశం చేస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ కమిషనర్ కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అందుబాటులో లేని టౌన్ ప్లానింగ్ అధికారులు

కాప్రా సర్కిల్ పరిధిలో 3 గంటల నుండి 5 గంటల వరకు విసిటింగ్ అవర్స్ ఉన్న ఒక్క అధికారి కూడా అందుబాటులో ఉండరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు విసిటింగ్ పేరుతో ఎక్కడికి వెళు _న్నారో ఏం చేస్తున్నారో ఎవరికి తెలియదని డిప్యూటీ కమిషనర్ సైతం అందుబాటులో ఉండకపోవడంతో పాటు ఫోన్ చేసిన ఎత్తరని ప్రజలు మండిపడుతున్నారు. కాప్రా సర్కిల్ నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని జోనల్ కమిషనర్ జిహెచ్ఎంసి కమిషనర్ పట్టించుకోకపోవడంతో ఇక్కడ అధికారుల సిబ్బంది ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతూ జిహెచ్ఎంసి నియమ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని ప్రజల మండిపడుతున్నారు. విస్టింగ్ అవర్స్ లో అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఎవరికి ఫిర్యాదులు చేయాలంటూ ఉన్నత అధికారులను ప్రశ్నిస్తున్నారు. మరి దీనిపై ఉన్నత అధికారులు స్పందిస్తారో లేక ప్రజల సమస్యను గాలికి వదిలేస్తారు వేచి చూడాలి.

## మధుసూదన్ రావు భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించిన: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



కావలి (ప్రశ్న న్యూస్) పెహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో కావలి వాసి మధుసూదన రావు సోమిశెట్టి హతమయ్యారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రోజు మధ్యాహ్నం మధుసూదన రావు భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్ , ఆనం రామనారాయణ రెడ్డి , సత్యకుమార్ , ఎమ్మెల్యేలు సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల బదిలీలు




శేరిలింగంపల్లి(ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోని ఔట్సోర్సింగ్ సిబ్బందిని బదిలీ చేసినట్లు గురువారం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ నుంచి కొందర్ కంప్యూటర్ ఆపరేటర్స్ ను ట్రాన్స్ఫర్ చేయడం జరిగిందని, రజిని కాంత్ ను శేరిలింగంపల్లి జోనల్ నుంచి సర్కిల్ 19కి, చంద్రమౌళిని సర్కిల్ 21కు, సంతోష్ కుమార్ ను 19కు, ఎం.కృష్ణను పటాన్ చెరు సర్కిల్ 22కు బదిలీ చేయడం జరిగిందని తెలిపారు.

# సదరం సర్టిఫికెట్ల కోసం దివ్యాంగులు తిప్పలు

## -వైద్యుల కోసం పడిగాపులు

- సమయపాలన పాటించని వైద్యాధికారులు
  చోద్యం చూస్తున్న ఉన్నత అధికారులు
- సదరం సర్టిఫికెట్ కోసం 'లో దివ్యాంగుల నిరీక్షణ
- మధ్యాహ్నం అయినా రాని వైద్యులు
- వైద్యుల రాకకోసం ఆసుపత్రి వద్ద పడిగాపులు
- కనీస వసతులు కూడా కల్పించలేదని ఆగ్రహం
- వైద్యుల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బాధితులు
- సర్టిఫికెట్ లేకపోవడంతో పెన్షన్, పథకాలకు దూరమవుతున్న వికలాంగులు









**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్ )** వారంతా శారీరక వైకల్యం ఉన్న వారు.. దృష్టి, వినికిడి లోపాలతో పాటు మానసిక దివ్యాంగులు. నాయుడుపేట ఆసుపత్రిలో సదరం పరీక్ష కేంద్రంలో వైద్యులు దివ్యాంగులకు చుక్కలు చూపిస్తున్నారు. సరైన సమయానికి వైద్యులు రాకపోవడంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంగవైకల్యంతో బాధపడే వారుసదరం సర్టిఫికెట్ల కోసం జిల్లా ఆసుపత్రి చుట్టూ తిరగకుండా స్థానిక ఏరియా ఆసుపత్రిలోనే సర్టిఫికెట్లు పొందేలా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సదరం సర్టిఫికెట్ల జారీ కోసం వికలాంగులు అగచాట్లు పడుతున్నారు. సచివాల యాలలో స్లాట్ బుక్ చేసుకునేటప్పుడు వారికి ఉదయం 9గంటల నుంచి 10.30 గంటలలోపు ఆసుపత్రిలో హాజరు కావాలని ఉన్నప్పటికీ వైద్యుల నిర్లక్ష్యం వల్ల ప్రతి సారీ సదరం కోసం వచ్చే రోగులను మధ్యాహ్నం దాటిన తర్వాత వరకు వైద్యులు చూడని పరిస్థితి ఏర్పడడంతో అంగవైకల్యంతో సర్టిఫికెట్ల కోసం వచ్చేవారు మండుటెండలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి ఘటన నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చోటు చేసుకుంది.

సూళ్లూరుపేట నియోజకవర్గానికి సంబంధించి నాయుడుపేట కేంద్రంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సదరన్ సర్టిఫికేట్లు కోసం కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఈ కేంద్రానికి ఉదయం 9గంటలకు రావాల్సిన వైద్యులు వికలాంగులకు చుక్కలు చూపిస్తున్నారు.నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం నిర్వహించిన సదరన్ క్యాంపు లో దివ్యాంగులు వైద్యుడి కోసం ఉదయం ఎనిమిది గంటల నుంచి నుంచి మధ్యాహ్నం వరకు పడిగాపులు కాశారు. దాదాపు 70 మంది దివ్యాంగులు స్లాట్ బుకింగ్ చేశారు. ఎప్పటిలాగే వారంతా ఉదయం ఎనిమిది గంటలకు దూర ప్రాంతాల నుంచి కుప్పం, తిరుపతి, కాళహస్తి, సూళ్లూరుపేట, కావలి దూర ప్రాంతాల నుంచి నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. వైద్యుడు మధ్యాహ్నం 12 గంటలకు గంటలకు వచ్చారు. అంతవరకూ ఆ దివ్యాంగుల్ను నీళ్లు, అన్నం లేక తీవ్రంగా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారులు క్యాంపు వివరాలు సక్రమంగా తెలపడంలేదని, దీంతో తాము ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు.

ప్రభుత్వం అంకవైలక్యం గల వారిని గుర్తించి అందించే సదరన్ సర్టిఫికేట్లు పొందుకునేందుకు నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చోటు చేసుకుంది. సూళ్లూరుపేట నియోజకవర్గానికి సంబంధించి నాయుడుపేట కేంద్రంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు సదరన్ సర్టిఫికేట్లు కోసం కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఈ కేంద్రానికి ఉదయం 9గంటలకు రావాల్సిన వైద్యులు మధ్యాహ్నం వరకు కూడా రాకపోవడంతో నియోజకవర్గ పరిధిలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన వికలాంగులు నానా అవస్థలు పడ్డారు. వైద్యులు వస్తారో రారో తెలియని పరిస్థితిలో వికలాంగులు పడిగాపులు కాశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కనీసం తాగునీటి వసతి కూడా లేకపోవడంతో వికలాంగులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. ఈ క్రమంలో స్థానికులు పలువురు మాట్లాడుతూ వికలాంగులను ఇబ్బంది పెట్టేలా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు చేపట్టి వారికి సక్రమంగా సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

### -ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం..

నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో దివ్యాంగుల సదరం పరీక్ష కేంద్రం వద్ద ఉన్న వైద్య పరిస్థితులు మెరుగు పడాలంటే.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా తీర ప్రాంతాల నుంచి వస్తున్న దివ్యాంగులకు ఎన్నో కష్టాలు పడుతున్నారు. దూరప్రాంతరాల నుంచి వస్తున్న ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వైద్య ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపంతో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి సదరం కేంద్రం వద్ద ఉన్న వైద్య అధికారుల తీరు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందని, పర్యవేక్షణ లోపించిందని చెప్పవచ్చు. ఏది ఏమైనప్పటికి మారుమూల ప్రాంతాల్లో గల గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను అంతంతమాత్రంగా అందిస్తున్నారు. ప్రభుత్వ వైద్యం అందించడంలో అధికారుల మొండివైఖరి, నిర్లక్ష్యాన్ని ప్రజలు ఘాటుగా విమర్శిస్తున్నారు. వైద్యాధికారులు మరియు సిబ్బందిలో మార్పు రానంత వరకు సామాన్య ప్రజానీకానికి ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగానే మిగిల్చిందని చెప్పవచ్చు.

### -కలెక్టర్ సారు దృష్టి పెట్టాలి..

నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం పరీక్ష కేంద్రం వద్ద మెరుగైన వైద్య సేవలు ముఖ్యంగా దూరప్రాంతరాల నుంచి వస్తున్న ప్రజానీకానికి ప్రభుత్వ వైద్యాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రజా వైద్య విధానంపై కలెక్టర్ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని దివ్యాంగులు కోరుతున్నారు. వైద్య అధికారుల పనితీరులో మార్పు తీసుకువచ్చేలా కలెక్టర్ సార్ ప్రతిఘటన చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ అంతర్జాతీయ ఉగ్రవాది



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీం మునీర్ కి, బిన్ లాడెన్ కు తేడా లేదని అమెరికా మాజీ అధికారి మైఖేల్ రూబిన్ వ్యాఖ్యానించారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి ఘటనపై అంతర్జాతీయంగా పాకిస్తాన్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్, పాక్ ఆర్మీ చీఫ్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ అసలు స్వరూపం ప్రపంచం మొత్తానికి తెలుసన్న రూబిన్, పాక్ ను ఉగ్రవాద ప్రేరేపిత దేశంగా ప్రకటించాలని అమెరికా ప్రభుత్వానికి సూచించారు. అలాగే పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా గుర్తించాలని డిమాండ్ చేశారు. "ఒసామా బిన్ లాడెన్ గతంలో ఓ కలుగులో దాక్కుని కార్యకలాపాలు సాగిస్తే, ప్రస్తుత పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ఓ విలాసవంతమైన ప్యాలెస్‌లో నివసిస్తున్నారు. ఇదొక్కటే వాళ్ల మధ్య ఉన్న తేడా" అని రూబిన్ కామెంట్ చేశారు. పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించిన రూబిన్, ఇలాంటి ఘటనలు గతంలోనూ జరిగాయని గుర్తు చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పర్యటనలో ఉన్నప్పుడు కశ్మీర్‌లో ఇలాంటి దాడి జరిగింది. ఇప్పుడు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్‌లో పర్యటిస్తున్నప్పుడే ఉగ్రవాదులు పర్యాటకులను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన విమర్శించారు. పహల్గామ్ దాడితో తమకు సంబంధం లేదన్న పాకిస్థాన్ వాదనలను రూబిన్ తోసిపుచ్చారు. "ఇలాంటి నాటకాలు పాకిస్థాన్ ఎన్ని ఆడినా, ఆ దేశం అసలు స్వరూపం ప్రపంచానికి తెలుసు" అని మండిపడ్డారు. ఈ దాడికి అమెరికా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు రూబిన్ ఈమధ్య పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీం మునీర్ చేసిన వ్యాఖ్యల తర్వాతే పహల్గామ్ దాడి జరిగింది. ఓవర్సీస్ పాకిస్థాన్ కన్వెన్షన్‌లో మునీర్ మాట్లాడుతూ, "కశ్మీర్ గతంలోనూ, భవిష్యత్తులోనూ మా జీవనాడి. దానిని మేం ఎప్పటికీ మరువలేం. మా కశ్మీరీ సోదరుల పోరాటంలో వారిని ఒంటరిగా వదిలిపెట్టం" అని వ్యాఖ్యానించారు. భారత్‌పై తీవ్ర వ్యతిరేకత కలిగిన వ్యక్తిగా మునీర్‌కు పేరుందని, ఆయన చేసిన ఈ కామెంట్స్ పహల్గాం దాడికి పురిగొల్పాయి అనే కోణంలో అంతర్జాతీయంగా చర్చ జరుగుతోంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588